రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

APTEL/2001/5268

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 325 | హైదరాబాద్ | ఆదివారం 3 నవంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


## చేతులు జోడించి కోరుతున్నా.. బకాయిలివ్వండి



3లో

## శబరిమల అయ్యప్ప భక్తులకు ఉచిత బీమా ఈ ఏడాది వరకు మాత్రమే



శబరిమల అయ్యప్ప స్వామి భక్తులకు ఉచిత బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు కేరళ దేవాదాయ శాఖ మంత్రి వీఎన్ వాసవన్ శనివారం చెప్పారు. ఈ నెలాఖరు నుంచి ప్రారంభమయ్యే మండలం-మకరవిళక్కు సీజన్‌లో శబరిమలను సందర్శించే భక్తులకు రూ.5 లక్షల ఉచిత బీమా సదుపాయం వర్తిస్తుందన్నారు. ఈ దేవాలయం నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించే ట్రావన్‌కోర్ దేవస్థానం బోర్డు ఈ ఏడాది శబరిమలకు వచ్చే భక్తులందరికీ బీమా కవరేజ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు.

## హిమాచల్ దివాలా! రెండేండ్ల కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం



3లో




# 5 మార్గాల్లో హైదరాబాద్ మెట్రో

## రెండో దశకు గ్రీన్ సిగ్నల్..

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

హైదరాబాద్ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మెట్రో రెండో దశ పనులకు శ్రీకారం చుట్టింది రేవంత్ రెడ్డి సర్కార్. ఇందుకోసం ప్రభుత్వం పరిపాలనా అనుమతులు జారీ చేసింది. రెండో దశలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణం చేపట్టేందుకు అనుమతి లభించింది. ఈ మేరకు ప్రభుత్వం జీవో 196ని జారీ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రెండో దశ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.24,269 కోట్లు కాగా.. రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.7,313 కోట్లను వెచ్చించనుంది. ప్రస్తుతం నగరంలో కొత్తగా 5 మార్గాల్లో మెట్రో రెండో దశ పనులు చేపట్టనున్నారు. కారిడార్ 4లో నాగోలు-శంషాబాద్ విమానాశ్రయం వరకు 36.8 కిలో మీటర్లు, కారిడార్ 5లో రాయదుర్గ- కోకాపేట వరకు 11.6 కిలో మీటర్లు, కారిడార్ 6లో ఎంజీబీఎస్ నుంచి చాంద్రయాణగుట్ట వరకు 7.5 కిలో మీటర్లు, కారిడార్ 7లో మియాపూర్ నుంచి పటాన్ చెరువు వరకు 13.4 కిలో మీటర్లు, కారిడార్ 8లో ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు 7.1 కిలో మీటర్లు నిర్మించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రెండో దశలో మొత్తం 116.4 కిలోమీటర్లు మెట్రో రైలు మార్గాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. అయితే అందులో మొదటగా పార్ట్ ఏ కింద 76.4 కిలోమీటర్ల మార్గానికి పరిపాలన అనుమతులు మంజూరు చేశామని, పార్ట్ -బిలో నిర్మించనున్న శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు 40 కిలో మీటర్ల మార్గానికి సర్వే జరుగుతుందని ప్రభుత్వం తెలిపింది. ఇక హైదరాబాద్ మెట్రో ద్వారా ప్రస్తుతం రోజుకు దాదాపు 5 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. రెండో దశ కూడా అందుబాటులోకి వస్తే రోజుకు మరో 8 లక్షల మంది మెట్రోలో ప్రయాణించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**మెట్రో రైల్ రెండో దశలో పార్ట్-ఏ ఐదు కారిడార్లు ఇలా..**

కారిడార్-4లో నాగోలు-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ (36.8 ), కారిడార్-5లో రాయదుర్గం-కోకాపేట్ (11.6 కి.మీ), కారిడార్-6లో ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ), కారిడార్-7లో మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ), కారిడార్-8లో ఎల్బీనగర్-హయత్‌నగర్ (7.1 కి.మీ), మెట్రో రైల్ రెండో దశలో పార్ట్-బీగా 40 కి.మీ.

కారిడార్ 9లో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్-ఫ్యూచర్ సిటీ

## పోరాడి సాధించుకున్న తెలంగాణలో.. మళ్లీ ఎమర్జెన్సీ రోజులు: కేటీఆర్



**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని, పోరాడితే సస్పెన్షన్లు చేస్తారని మండిపడ్డారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తున్నదని చెప్పారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉన్నదని తెలిపారు. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తామని, ప్రజా స్వామిక తెలంగాణ పునరుద్ధరణకై పోరాడుతామని చెప్పారు. హైదరా బాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రజాధనాన్ని దుర్వినియోగపరిచి ప్యాలెస్‌లు కట్టిన వ్యక్తికి ప్రజాకోర్టులో శిక్ష పడాల్సిందే : చంద్రబాబు



విశాఖలోని రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ప్రజాభిప్రాయ సేకరణ కంటే ప్రజాధనాన్ని దుర్వినియోగపరచడం నేరమా? కాదా ? అనే విషయం ప్రజాకోర్టులో తేలి శిక్షించడమే సరైన

- మిగతా 2వ పేజీలో

## ఇల్లు లేని వారికి రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్..

### వారికే రూ.5 లక్షలు.. మంత్రి పొంగులేటి కీలక ప్రకటన




**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

నిరుపేదల సొంతింటి కల సాకారమయ్యే వేళయింది. 4 ఏళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం లక్ష్యంగా ప్రాజెక్ట్ పట్టాలెక్కింది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేశామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. నిరుపేదలకే ప్రాధాన్యం.. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదన్నారు తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ వేగవంతమైంది. 4 వందల చదరపు అడుగులలో ఇంటి నిర్మాణం.. 4 ఏళ్లలో 20 లక్షల మంజూరు లక్ష్యంగా ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. దీపావళి కానుకగా తొలివిడత ప్రతీ నియోజకవర్గంలో 3వేల 5 వందల ఇళ్లు కేటాయిస్తామని ఇటీవల కేబినెట్ నిర్ణయించింది. ఈ నెల 20 కల్లా లబ్దిదారుల ఎంపిక పూర్తి చేస్తామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. నిరుపేదలకు ప్రాధాన్యత ఇస్తూ 5, 6 తేదీల నుంచి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేస్తామన్నారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా గ్రామ కమిటీల ద్వారా పారదర్శకంగా

- మిగతా 2వ పేజీలో

## ఆల్ ఇండియా రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా సోయినేని మహేష్ ఏకగ్రీవంగా ఎన్నిక

**(ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్)**

ఆల్ ఇండియా రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ప్రజాతీర్పు జాతీయ దిన పత్రిక ఎడిటర్ సోయినేని మహేష్ ఎన్నిక అయ్యారు. శనివారం కరీంనగర్ లో జరిగిన అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వేములవాడకు చెందిన సోయినేని మహేష్ సుమారు 20 ఏళ్లుగా పత్రికారంగంలో ఉన్నారు.. ప్రజాతీర్పు జాతీయ దిన పత్రిక ఎడిటర్ గా బాధ్యత నిర్వహిస్తున్నా.. రిపోర్టర్ గా ఆయనకు అపార అనుభవం ఉంది. రాజకీయ వార్తలు రాయడంలో మంచి ప్రావీణ్యం ఉంది. అలాగే కింది స్థాయి లో రిపోర్టర్ ల కష్ట నష్టాలు తెలిసిన వ్యక్తి. విటన్నిటిని పరిగణలోకి తీసుకుని.. తమ సమస్యల పై అవగాహన.. పరిష్కారానికి పాటుపడే వ్యక్తిగా సోయినేని మహేష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సోయినేని మహేష్ మాట్లాడుతూ.. రిపోర్టర్ల సమస్య ల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రిపోర్టర్లు వార్త సేకరణలో పడుతున్న



ఇబ్బందులను.. వారి ఆర్థిక పరిస్థితి ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాన ని చెప్పారు. ప్రభుత్వం, పత్రిక యాజమాన్యం రిపోర్టర్ లకు అవసరమైనా సదుపాయాలు కల్పించాలని, అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తనను ఆల్ ఇండియా రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నుకున్న వారికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నదీమ్, రఫి, మధు, అనిల్, రాధాకృష్ణ, దేవేందర్, శంకర్, కోటేష్, శేఖర్, శ్రీకాంత్ తడి తరులు పాల్గొన్నారు.

**ఇజ్రాయెల్ దాడుల్లో 77 మంది మృతి** 3

**ఉచిత పథకాలు ప్రమాదకరం** 3

**25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు!**

# ప్రతీ హామీని నిబద్ధతతో అమలు చేస్తున్నాం

తెలంగాణ రాష్ట్రంపైనా, ప్రభుత్వంపైనా ప్రధాని నరేంద్రమోడీ అపోహలు, అవాస్తవాలతో కూడిన ప్రకటన చేశారని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఎక్స్‌లో ట్వీట్ చేస్తూ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అధికార దుర్వినియోగం తర్వాత గతేడాది డిసెంబర్ 7న రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన దరిమిలా ఉత్సాహం, నమ్మకం పెరిగాయని తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజుల్లోనే మొదటి హామీ మహిళలకు టీజీఎస్ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం, రెండో హామీ రాజీవ్ ఆరోగ్యశ్రీ కవరేజీని రూ.10 లక్షలకు పెంచినట్టు గుర్తుచేశారు. గడిచిన 11 నెలల్లో సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి వెచ్చించకుండా 101 కోట్ల ఉచిత బస్సు ట్రిప్పుల్లో ప్రయాణించారనీ, దీంతో వారికి రూ.3,433.36 కోట్లు మిగిలాయని చెప్పారు. ఏడాది పాలన కంటే ముందే భారతదేశ చరిత్రలోనే రైతును రాజును చేస్తూ 22,22,365 మందికి రుణమాఫీ చేసినట్టు తెలిపారు. ఒక్కో రైతుకు అత్యధికంగా రూ.2 లక్షల చొప్పున కేవలం 25 రోజుల్లోనే రూ.18,000 కోట్ల రుణమాఫీ అమలు చేసినట్టు వివరించారు. ఇండ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యంతో మహిళలు తమను ఆశీర్వదిస్తున్నారని గుర్తుచేశారు.



తెలంగాణలో గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తుంటే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ ధరలను ప్రజలు భరించలేకపోతున్నారని విమర్శించారు. ఇప్పటికే తెలంగాణలో 1.31 కోట్ల గ్యాస్ సిలిండర్లను 42,90,246 మందికి అందజేసినట్టు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దశాబ్దకాలం పాటు యువతకు ఉద్యోగాల కల్పన, పరీక్షల నిర్వహణలో విఫలమైతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 11 నెలల కన్నా తక్కువ కాలంలోనే గ్రూప్ 1, 2, 3, 4 ఇలా అన్ని రకాల పరీక్షలను రెగ్యులర్‌గా నిర్వహిస్తూ 50 వేల మంది అర్హులైన యువతకు ఉద్యోగాలు ఇచ్చినట్టు వెల్లడించారు. బీజేపీ పాలిస్తున్న ఏ ఒక్క రాష్ట్రం కూడా ఈ రికార్డుతో పోల్చే పరిస్థితిలో లేదని ఎద్దేవా చేశారు. దశాబ్దకాలంగా పాఠశాల విద్యార్థుల పట్ల గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, తాము వారి డైట్, కాస్మొటిక్ చార్జీలను 40 శాతం పెంచడంతో వేడుకలు చేసుకుంటున్నారని సీఎం తెలిపారు. మూసీ పునర్జీవన, ప్రక్షాళనను గతంలో నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఆక్రమణకు గురైన, ధ్వంసమైన చెరువులు, నాలాలు, నీటి వనరులను కాపాడేందుకు చర్యలు తీసుకుందనీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క ఇంచు కూడా ఆక్రమణ కాలేదని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీని సష్టిస్తున్నామనీ, దీనికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ రూపొందించి నట్టు తెలిపారు. యువత కోసం యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీ అమలు పట్ల నిబద్ధతతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ మిగిల్చిన చీకటిని, నిరాశను తిప్పికొట్టినట్టు చెప్పారు. తెలంగాణ ప్రస్తుతం ఉదయిస్తున్న సూర్యున్ని తలపిస్తున్నదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రజాధనాన్ని దుర్వినియోగపరిచి ప్యాలెస్‌లు కట్టిన వ్యక్తికి ప్రజాకోర్టులో శిక్ష పడాల్సిందే : చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయమని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం చిన్నబోయే విధంగా గత వైసీపీ పాలకులు రుషికొండ ప్యాలెస్ నిర్మించారని దుయ్యబట్టారు. విశాఖలోని రుషికొండ భవనాలను శనివారం పరిశీలించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ. 500 కోట్లతో నిర్మించిన భవనాలను రాబోయే రోజుల్లో ఏ విధంగా ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాస్‌రావు, పల్లా శ్రీనివాస్, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. దాదాపు గంటకు పైగా భవనాలను అనువణువునా పరిశీలించారు. సంబంధిత వివరాలను సీఎం అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి సంఘటనలు జరుగుతాయన్నది ఆశ్చర్యం కలుగుతుందని, ఒక వ్యక్తి విలాసవంతమైన జీవితం కోసం,తన స్వార్థం కోసం ప్యాలెస్‌లు నిర్మించుకోవడం గుండె చెదిరిపోయే విషయాలని అన్నారు. రుషికొండ ప్యాలెస్ వాస్తవాలు బయట పెట్టడానికి మీడియా, పర్యావరణవేత్తలు, సామాజికవేత్తలు, నేను, పవన్‌కల్యాణ్, బీజేపీ నాయకులు ప్రయత్నించిన సాధ్యం కాలేదని వివరించారు. సీఎం విలాసం కోసం పర్యావరణాన్ని విధ్వంసం చేసి ప్యాలెస్ కట్టారని విమర్శించారు. ప్రజాధనంతో రాజులు కూడా ప్యాలెస్ కట్టుకోలేదని అన్నారు. రుషికొండ ప్యాలెస్‌లు రాష్ట్రపతి, ప్రధాని విడిది కోసమని, పర్యాటక ప్రాంతమని బుకాయించి వారి పేరును బదనాం చేశారని ఆరోపించారు. గజపతి బ్లాక్‌లో కాన్ఫరెన్స్ గదులు నిర్మించారని ఇటువంటి వైట్‌హౌజ్‌లో గాని , భారత రాష్ట్రపతి నివాసంలో కూడా లేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మంచినీళ్ల మాదిరిగా డబ్బులు ఖర్చు పెట్టిన ఆర్థిక నేరస్థుడు జగన్ ఆంధ్రా ఎస్కోబార్ అని అభివర్ణించారు. పేదల పేరు చెప్పి విలాసవంతమైన ప్యాలెసులు కట్టుకున్నాడని విమర్శించారు. ప్యాలెస్‌ను తిలకించేందుకు ప్రజలకు అనుమతి ఇస్తామని , అనంతరం అందరి అభిప్రాయాలు తీసుకుని, జగన్ ఉల్లంఘలను వెల్లడిస్తామని అన్నారు. ప్యాలెస్‌లను దేనికి వాడుకోవాలో అర్థం కావడం లేదని వెల్లడించారు. రాజకీయ ముసుగులో తప్పులు చేసి ఎదురుదాడి చేస్తున్నారని విమర్శించారు.

## ఉగ్రవాదులు పట్టుబడితే చంపొద్దు



జమ్ము కశ్మీర్‌లో వరుస ఉగ్రవాద ఘటనలు జరుగుతున్న నేపథ్యంలో ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జమ్మూ కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులు పట్టుబడితే చంపొద్దని, ప్రాణాలతో పట్టుకుని లోతుగా విచారించాలని అన్నారు. సరిహద్దులో ఉగ్రవాదుల నెట్‌వర్క్, సూత్రధారుల గురించి తెలుసుకోవాలని చెప్పారు. ఇటీవల జరిగిన బుద్గామ్ ఉగ్రవాద దాడిపై లోతైన విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మూ కశ్మీర్‌లోని ఒమర్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని అస్థిరపర్చేందుకు కొందరు ఈ దాడి చేయించినట్టుగా అనుమానం ఉందన్నారు. ఉగ్రవాదుల్ని చంపకూడదని, పట్టుకుని విచారిస్తే సీఎం ఒమర్ సర్కారును అస్థిరపర్చేందుకు ఏదైనా సంస్థ ప్రయత్నం చేస్తున్నదా అనే విషయం తేలుతుందని అభిప్రాయపడ్డారు. బుద్గామ్ ఘటనలోనూ పాక్ పాత్ర ఉండొచ్చు కదా అని విలేకరులు ప్రశ్నించగా ఇందులో ఎలాంటి సందేహం లేదు. కానీ ఈ ఘటనపై విచారణ జరిపించాల్సిన అవసరం ఉంది అన్నారు. ఫరూక్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారానికి దారి తీశాయి. అబ్దుల్లా వ్యాఖ్యలను ఎన్సీపీ(ఎస్పీ) వర్గం అధ్యక్షుడు శరద్ పవార్ స్వాగతించారు. 'ఫరూక్ అబ్దుల్లా చాలా సీనియర్ నేత. ఆయన చిత్తశుద్ధి, నిజాయతీ పట్ల నాకు ఎలాంటి సందేహం లేదు. అలాంటి నేత చేసిన వ్యాఖ్యలను కేంద్ర ప్రభుత్వం, హోంశాఖ తీవ్రంగా పరిగణించి, సమస్యను ఎలా పరిష్కరించాలో ఆలోచించాలి.' అని అన్నారు. ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యలను బీజేపీ జమ్మూ కశ్మీర్ అధ్యక్షుడు రవీందర్ రైనా తప్పుబట్టారు. ఉగ్రవాదం పాకిస్థాన్ నుంచి వస్తున్నదనే విషయం ఫరూక్ అబ్దుల్లాకు తెలుసు. ఇది అందరికీ తెలిసిన నిజం. ఇందులో దర్యాప్తు జరపాల్సిన అవసరం ఏముంది? మానవత్వానికి శత్రువులైన వారితో మనమంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉంది అని రవీందర్ రైనా సూచించారు.

## వైసీపీకి, మీకు తేడా ఏముంది ? కూటమి ప్రభుత్వాన్ని నిలదీసిన షర్మిల

ఏపీలో కూటమి ప్రభుత్వంపై ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంటు సర్‌చార్జీలు పెంచడంపై ఆమె స్పందిస్తూ వైసీపీకి , కూటమి ప్రభుత్వానికి తేడాలేదని పేర్కొన్నారు. వైసీఎ ప్రభుత్వం ఐదేండ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచితే మీరు మొదలు పెట్టారు కదా అంటూ ఎద్దేవా చేశారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఉచిత సిలిండర్‌ను ఇచ్చి సర్‌చార్జీ పేరిట విద్యుత్ భారం మోపుతున్నారని ఆరోపించారు. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవడం అంటే ఇదే మరీ అంటూ వ్యాఖ్యనించారు. ప్రతి యేట ఉచిత సిలిండర్‌కు ప్రభుత్వంపై రూ. 2,685 కోట్లు ఖర్చు అవుతుంటే సర్‌చార్జీల వసూళ్లతో రూ. 6వేల కోట్లు దండుకుంటున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో



తీసుకున్న నిర్ణయం వల్లే సర్‌చార్జీలు వసూలు చేస్తున్నామని కూటమి ప్రభుత్వం కుంటిసాకులు చెబుతుందని పేర్కొన్నారు. సర్‌చార్జీలను ప్రభుత్వమే భరించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం సర్‌చార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే కాంగ్రెస్ ఉద్యమిస్తుందని వెల్లడించారు.

# ఇల్లు లేని వారికి రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్..

(మొదటి పేజీ తరువాయి)

లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. అందుకోసం ఒక యాప్‌ను డిజైన్ చేశామన్నారు. లబ్దిదారుల ఎంపికలో ప్రత్యేక యాప్ దే కీలకపాత్ర అన్నారు మంత్రి పొంగులేటి. ఆధార్‌తో సహా అన్నివివరాలు యాప్ లో పొందుపరుస్తారని వివరించారు.

### నాలుగు దశల్లో కేటాయింపులు

నాలుగు దశల్లో ఇందిరమ్మ ఇళ్లను కేటాయించనున్నారు. నాలుగు దశల్లో ఫౌండేషన్ కి లక్ష, రెండో దశలో 1.25 లక్షలు, మూడో దశలో స్లాబ్ కి 1.75, చివర దశల్లో లక్ష.. టోటల్‌గా 5లక్షలు లబ్దిదారుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తారు. మొదటి దశలో ఇళ్ల స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం, రెండో దశలో లబ్దిదారులకు ఇళ్ల స్థలంతో పాటు ఇంటిని నిర్మించిస్తామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అదనపు నిర్మాణం అవసరం అనుకుంటే యజమాని తన సొంత ఖర్చుతో నిర్మించుకోవచ్చన్నారు.ఇంటి యజమాని హక్కు మహిళల పేరిట ఉంటుందన్నారు. 16 శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందిని సమీకరించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిన ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే ప్రయత్నం చేస్తామన్నారు.



### తొలివిడిత అంచనా వ్యయం రూ.28వేల కోట్లు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తొలివిడతా దాదాపు 28 వేలు కోట్ల ఖర్చు కావచ్చన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రాజెక్ట్ కోసం బడ్జెట్‌లో 7వేల 740 కోట్లు కేటాయించామన్నారు. ఇంకా అవసరమైన నిధులను సమీకరిస్తామన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు, తమ ప్రభుత్వం ఎలాంటి భేషజాలకు పోవడంలేదన్నారు. కేంద్రం ఎంతిచ్చినా తీసుకుంటాం, ఏమీ ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామన్నారు. తల తాకట్టు పెట్టయినా సరే ఇందిరమ్మ ఇండ్లను పూర్తిచేస్తాం..

పేదవాళ్ల సొంతింటి కలను సాకారం చేయడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యం అన్నారు మంత్రి

### డిసెంబర్‌లో సర్పంచ్ ఎన్నికలు..

డిసెంబర్‌లో సర్పంచ్ ఎన్నికలు పూర్తి చేస్తా మన్నారు మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి. సంక్రాంతి కల్లా సర్పంచ్ లు, వార్డ్ మెంబర్ ల ఎన్నిక పూర్తి అవుతుందన్నారు. ఇక వచ్చే ఏడాది తెలంగాణలో సీఎం మారుతారన్న బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డిపై కామెంట్ స్పందించారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

### వచ్చే 4 ఏళ్లు సీఎం రేవంత్ రెడ్డే..

వచ్చే నాలుగేళ్లు రేవంత్ రెడ్డినే సీఎంగా ఉంటారని మంత్రి చెప్పారు. 4 ఏళ్ల తరువాత మళ్లీ కాంగ్రెసే గెలుస్తుంది.. అప్పుడు సీఎం ఎవరో ఏఐసీసీ నిర్ణయిస్తుందంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.



## కార్తీకమాసోత్సవాలను పరిశీలించిన ఇంచార్జి ఈవో

కార్తీకమాసోత్సవాల సందర్భంగా శ్రీశైలం భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో చేసిన ఏర్పాట్లను ఇంచార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. క్షేత్ర పరిధిలోని ఆలయ మాడవీధులు, ఆలయపుష్కరిణి, అన్నప్రసాద వితరణ, పాతాళగంగ, పార్కింగ్ ప్రదేశాలను సందర్శించి ఆయా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆలయ ఉత్తరమాడవీధి, గంగాధర మండపం ఎదురుగా భక్తులు కార్తీక దీపాలను వెలిగించుకునేందుకు ఆయా ఏర్పాట్లన్నీ పకడ్బందీగా ఉండాలని సూచించారు. దీపారాధన ఏర్పాట్లను సంబంధిత విభాగాధిపతులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు. అనంతరం పుష్కరిణి హారతి కార్యక్రమాలకు చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాలను నిర్వహింపజేయాలని అధికారులకు ఇంచార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. లక్షదీపోత్సవానికి వీలుగా పుష్కరిణి పరిసరాలలో ప్రమిదలను క్రమపద్ధతిలో ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా తగినంత మేరకు లైటింగ్ ఏర్పాట్లు ఉండాలన్నారు. విద్యుద్దీపాలంకరణ కూడా ఆకర్షణీయంగా ఉండాలన్నారు. లక్షదీపోత్సవం నిర్వహించే రోజుల్లో పుష్కరిణి వద్ద సంప్రదాయబద్దంగా పుష్పాలంకరణ చేయాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు. అనంతరం పాతాళగంగ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. పాతాళగంగ పరిసరాలను, పాతాళగంగ మెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తుండాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ప్రమాదాలను నిరోధించేందుకు పాతాళగంగ నీటిమట్టం వద్ద ఏర్పాటు చేసిన బ్యారికేడింగులు దృఢంగా ఉండేటట్లుగా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. అనంతరం పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.




## సాగర్ టు శ్రీశైలం.. కృష్ణమ్మ ఒడిలో పడవ ప్రయాణం షురూ

తెలంగాణ టూరిజం సంస్థ ఆధ్వర్యంలో కృష్ణమ్మ ఒడిలో పడవ ప్రయాణాన్ని శనివారం ప్రారంభించారు. రివర్ కమ్ క్రూజ్ పేరుతో శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ లాంచ్.. 80 మంది పర్యాటకులతో నాగార్జున సాగర్ నుంచి బయల్దేరి సాయంత్రం 5 గంటలకు శ్రీశైలం లింగాలగట్టుకు చేరుకుంది. రివర్ కమ్ క్రూజ్ పేరుతో ప్రతిరోజు ఉదయం సాగర్ నుంచి బయల్దేరి సాయంత్రం శ్రీశైలం వచ్చిన లాంచ్.. మరుసటి రోజు శ్రీశైలం నుంచి సాగర్‌కు తిరుగు ప్రయాణం అవుతుందని టూరిజం అధికారులు తెలిపారు. నల్లమల ప్రకృతి అందాలను వీక్షిస్తూ కృష్ణానదిపై పడవ ప్రయాణం చాలా ఆహ్లాదకరంగా ఉందని పర్యాటకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా పర్యాటక సంస్థవారు లాంచ్ టికెట్‌తోపాటు సకల సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ శ్రీశైల క్షేత్రంలో వసతి, స్వామిఅమ్మవార్ల దర్శనం కూడా కల్పించే ఏర్పాటు చేయాలని యాత్రికులు కోరుకుంటున్నారు.



## గుమ్మడికాయ పడవపై 26 గంటల ప్రయాణం.. గిన్నిస్ రికార్డు సాధించిన అమెరికా వాసి

కడవంత గుమ్మడికాయను పడవగా చేసుకొని దానిపై 26 గంటల్లో 73.50 కిలోమీటర్లు ప్రయాణించి గిన్నిస్ ప్రపంచ రికార్డును సాధించాడు అమెరికాకు చెందిన గ్యారీ క్రిస్టెన్‌సేన్. ఒరెగ్యాన్ హ్యాపీవాయలీకి చెందిన గ్యారీ 555.2 కేజీల గుమ్మడికాయలోని గుజ్జును తీసి పడవగా మార్చాడు. దీంతో కొలంబియా నదిలో వాషింగ్టన్‌లోని నార్త్ బొన్నెవిల్లి నుంచి వాంకోవర్ వరకు ప్రయాణించాడు. గుమ్మడికాయ పడవపై అంతకు ముందెవ్వరూ ఇంత దూరం ప్రయాణం చేయకపోవడంతో దానిని గిన్నిస్ రికార్డుగా నమోదు చేశారు. స్వతాహాగా భారీ సైజులో గుమ్మడికాయలు పెంచడం గ్యారీకి అలవాటు. 2013లో అలా తయారు చేసిన గుమ్మడికాయ పడవపై ప్రయాణం చేసి స్థానిక పోటీలో బహుమతి గెల్చుకున్నాడు.

## కెనడా పార్లమెంట్ బయట హిందూ జెండా ఎగరేసిన భారత సంతతి ఎంపీ చంద్ర ఆర్య

కెనడా పార్లమెంటు భవనం బయట 'ఓం' చిహ్నం కలిగిన హిందూ జెండాను కెనడా ఎంపీ చంద్ర ఆర్య ఎగురవేశారు. హిందూ వారసత్వ మాసం సందర్భంగా మూడేండ్లుగా ఆయన ఏటా హిందూ జెండా ఎగురవేస్తున్నారు. ఈ సందర్భంగా 'ఎక్స్'లో ఆయన తాజాగా పోస్ట్ చేశారు. 'కెనడా సమాజాల్లో మాది అత్యంత విద్యాధికమైన, విజయవంతమైన సమాజం. అన్ని రంగాల్లో హిందువులు రాణిస్తున్నారు. రాజకీయ రంగంలో మాత్రం సరైన ప్రాతినిధ్యం లేదు. హిందువులు ప్రజాస్వామ్య ప్రక్రియలో మరింత ఎక్కువగా పాలుపంచుకోవాలని పిలుపునిస్తున్నాను' అంటూ ఆయన పేర్కొన్నారు.

# ఇజ్రాయెల్ దాడుల్లో 77 మంది మృతి

లెబనాన్, గాజాలపై ఇజ్రాయెల్ తన పోరు కొనసాగిస్తున్నది. లెబనాన్ ఈశాన్య ప్రాంతంలోని వ్యవసాయ గ్రామాలపై శుక్రవారం ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో 52 మంది పౌరులు మరణించగా, అనేక మంది గాయపడినట్టు లెబనాన్ ఆరోగ్య శాఖ వెల్లడించింది. కాగా, ఇజ్రాయెల్ వైమానిక దళాలు గురువారం ఒక దవాఖాన లక్ష్యంగా సెంట్రల్ గాజాలో జరిపిన దాడుల్లో 25 మంది పౌరులు మరణించారు. మూడు రోజుల్లో అమెరికా అధ్యక్ష ఎన్నికలున్న క్రమంలో గాజా సంక్షోభానికి తాత్కాలికంగా తెర దించడానికి ఇరు దేశాల మధ్య కాల్పుల ఒప్పందానికి బైడెన్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుండగానే ఇజ్రాయెల్ తన దాడుల పరంపర కొనసాగిస్తూనే ఉంది. కాగా, ఇజ్రాయెల్ లోని టైరా పట్టణంపై శనివారం తెల్లవారుజామున లెబనాన్ జరిపిన దాడుల్లో 11 మంది గాయపడినట్టు ఇజ్రాయెల్ ఎమర్జెన్సీ సర్వీసెస్ తెలిపింది. లెబనాన్ నుంచి మూడు క్షిపణులు ప్రయోగించారని, వాటిని తిప్పికొట్టినట్టు వెల్లడించింది.



### ఇజ్రాయెల్ నిఘా కేంద్రంపై హెజ్బొల్లా దాడి

ఇజ్రాయెల్ సైనిక నిఘా కేంద్రం గ్లిలోట్ బేస్‌పై రాకెట్లతో దాడి చేసినట్లు హెజ్బొల్లా శనివారం ప్రకటించింది. టెల్ అవీవ్ సమీపంలోని గ్లిలోట్ బేస్ నుంచి శనివారం రాత్రి రాకెట్లతో దాడి చేశామని ఈ సంస్థ తెలిపింది. ఇరాన్‌పై దాడులకు పాల్పడుతున్న ఇజ్రాయెల్‌తోపాటు ఆ దేశానికి అండగా నిలుస్తున్న అమెరికాపై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ స్పష్టం చేశారు. ఇరాన్‌పై, రెసిస్టెన్స్ ఫ్రంట్‌పై దాడులు జరుపుతున్నవారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని, శత్రువులు జియోనిస్టు పాలకులైనా, అమెరికా అయినా కోలుకోలేని దెబ్బ కొడతామని హెచ్చరించారు. ఇస్లామిక్ విప్లవం అనంతరం 1979లో టెహ్రాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని స్వాధీనం చేసుకుని 45 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా ఖమేనీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## హిమాచల్ దివాలా!
## రెండేండ్ల కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం



అధికారం చేపట్టిన రెండేండ్లలోనే కాంగ్రెస్ పార్టీ హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసింది. 10 గ్యారెంటీల పేరుతో అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ఇప్పుడు దివాలా దిశగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నది. ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు సైతం సరిగ్గా ఇవ్వలేని స్థితికి ప్రభుత్వం చేరుకున్నది. దీంతో సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు పాలనపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సొంత పార్టీ ఎమ్మెల్యేలు సైతం ఆయన పాలనపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు పాత పింఛన్ విధానాన్ని తిరిగి తీసుకొస్తామని, ఉచిత విద్యుత్తు, మహిళలకు నెలకు రూ.1,500 ఇస్తామనే అనేక హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. అయితే, ఈ హామీల్లో చాలావరకు అమలుకు నోచుకోలేదు. అరకొరగా అమలు చేస్తున్న గ్యారెంటీలతో రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతున్నది. దీంతో కొన్ని నెలలుగా వేతనాలు, పింఛన్లను ప్రభుత్వం సమయానికి ఇవ్వడం లేదు. రెండేండ్లుగా ఖాళీగా ఉన్న పోస్టులను పూర్తిగా తొలగించాలని ఇటీవల నిర్ణయం తీసుకొని, పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో వెనక్కు తగ్గింది. ఇదేవిధంగా టాయిలెట్ ట్యాక్స్ విధించాలని నిర్ణయం తీసుకొని, విమర్శలు రావడంతో విరమించుకుంది. గత ప్రభుత్వంలో ఉన్న పలు పథకాలను తొలగించడంతో పాటు కొత్తగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి బిల్లులను అమలులోకి తేవడం పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. 'అధికారంలోకి వచ్చిన మొదట్లో గత ప్రభుత్వాన్ని సాకుగా చూపిస్తే చెల్లింది. ఈ రెండేండ్లలో ప్రజలు విసిగిపోయారు' అని కాంగ్రా జిల్లాకు చెందిన ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే వ్యాఖ్యానించడం దీనికి అద్దం పడుతున్నది.

## ఉచిత పథకాలు ప్రమాదకరం

**'ఫ్రీ బస్సు'తో మహిళలు వృథా ప్రయాణాలు చేస్తున్నారు**

**కొన్ని చోట్ల గ్యారెంటీ పథకాలు దుర్వినియోగం అవుతున్నాయి**

**కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆర్వీ దేశ్‌పాండే వ్యాఖ్యలు**



కర్ణాటక కాంగ్రెస్‌లో గ్యారెంటీలపై లొల్లి చల్లారలేదు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని సమీక్షిస్తామని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ఆర్వీ దేశ్‌పాండే మద్దతు తెలిపారు. శుక్రవారం దేశ్‌పాండే మీడియాతో మాట్లాడుతూ.. 'డీకే శివకుమార్ మంచి ఉద్దేశంతోనే చెప్పారు. గ్యారెంటీ పథకాల కోసం ఏటా రూ.65 వేల కోట్లు అవసరం. కొన్ని మంచి పథకాలు ఉన్నాయి. అయితే, కొన్ని ప్రాంతాల్లో ఈ పథకాలను దుర్వినియోగం చేస్తున్నారు. ఉదాహరణకు శక్తి పథకం వల్ల కొందరు మహిళలు పదేపదే వెళ్లిన ప్రాంతాలకే మళ్లీ ప్రయాణిస్తున్నారు. ఉచితంగా ఇవ్వడం ఎంత మంచిదో అంత ప్రమాదకరం. మనకు పారదర్శకత ఉండాలి. అర్హులైన మేరకే ప్రయోజనాలు అందాలి. ఈ దిశగా ఆదేశాలు తప్పు కాదు.' అంటూ వ్యాఖ్యానించారు. కాగా, డీకే శివకుమార్ వ్యాఖ్యలను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యతిరేకించినప్పటికీ దేశ్‌పాండే ఈ వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

**ఉచిత బస్సు ప్రయాణ దూరంపై పరిమితి?**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించే శక్తి పథకాన్ని సమీక్షిస్తామని డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలపై వివాదం రేగినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇప్పటికే ఈ పథకాన్ని సమీక్షిస్తున్నట్టు తెలుస్తున్నది. ముఖ్యంగా మహిళలు ఉచితంగా ప్రయాణించే దూరంపై పరిమితి విధించే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. అయితే, రోజువారీగా లేదా నెలవారీగా ఈ పరిమితి విధించాలా అనేది ఆలోచిస్తున్నట్టు చెప్తున్నారు. ఇందుకోసం ముందుగా మహిళలకు స్మార్ట్ కార్డులు జారీ చేయాలని భావిస్తున్నట్టు సమాచారం.

## కమలా హారిస్ గెలుపుకై.. తమిళనాడులోని పూర్వీకుల గ్రామంలో పూజలు

అగ్రరాజ్యం అమెరికాలో అధ్యక్ష ఎన్నికల హడావుడి మొదలైంది. నవంబర్ 5న ప్రధాన ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బరిలోకి దిగారు. ఇరువురూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గెలుపే లక్ష్యంగా ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఇక ఇప్పటి వరకూ వెలవడిన ఎన్నికల సర్వేల్లో కమలా హారిస్ గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో అమెరికాకు దాదాపు 14 వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న తులసేంద్రపురం (%ఉష్ట్రబశ్రీఖంవఅఎతీఖజూబతీఖఎ%) అనే మారుమూల గ్రామంలో యూఎస్ ఎన్నికల కోలాహలం నెలకొంది. ఈ గ్రామం తమిళనాడులోని తిరువరూర్ జిల్లాలో ఉంది. ఇది హారిస్ పూర్వీకుల గ్రామం. అందుకే ఈ ఎన్నికల్లో కమలా హారిస్‌కు మద్దతు తెలుపుతూ గ్రామస్థులు పోస్టర్లు ఏర్పాటు చేశారు. గ్రామ వీధులు, ప్రధాన కూడళ్ల వద్ద భారీగా కమలా హారిస్‌కు మద్దతుగా పోస్టర్లు పెట్టారు.



# కెనడా హైకమిషన్ ప్రతినిధిని పిలిపించిన భారత్.. అమిత్ షాపై ఆరోపణలపై అసంతృప్తి..

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై కెనడా మంత్రి చేసిన వ్యాఖ్యలపై భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ వ్యాఖ్యలపై కెనడా హైకమిషన్ ప్రతినిధిని పిలిపించామని విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. కమిటీ ముందు హోంశాఖ మంత్రి షా గురించి కెనడా మంత్రి డేవిడ్ మారిసన్ చేసిన నిరాధారమైన ఆరోపణలను భారత ప్రభుత్వం తీవ్రంగా నిరసిస్తోందన్నారు. భారత్‌ను అప్రతిష్టపాలు చేసేందుకు, ఇతర దేశాలను ప్రభావితం చేసే వ్యూహంలో భాగంగా కెనడా ఉన్నతాధికారులు ఉద్దేశపూర్వకంగానే అంతర్జాతీయ మీడియాకు లీక్ ఇస్తున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారహిత చర్యలు ద్వైపాక్షిక సంబంధాలపై తీవ్ర పరిణామాలను కలిగిస్తాయని హెచ్చరించారు. ఇటీవల కెనడా ఖలిస్తానీ ఉగ్రవాది హత్యకుట్రలో భారత కేంద్ర మంత్రి అమిత్ షా పేరును ప్రస్తావించింది. ఆ దేశ విదేశాంగ వ్యవహారాల డిప్యూటీ మినిస్టర్ డేవిడ్ మారిసన్ లీకుల ఆధారంగా ది వాషింగ్టన్ పోస్ట్ పత్రిక కథనం ప్రచురించింది. లీకులను తాను చేసినట్లుగా మారిసన్ అంగీకరించారు. ఈ కుట్ర వెనుక అమిత్ షా హస్తమున్నదని తానే వాషింగ్టన్ పోస్టుకు చెప్పానని కెనడా పార్లమెంటరీ ప్యానెల్ ఎదుట డేవిడ్ మారిసన్ అంగీకరించారు. ఆ పత్రిక జర్నలిస్టు తనకు కాల్ చేసి ఆ కుట్ర వెనుక ఉన్నది ఆయనే (అమిత్ షా) నా అని అడిగారని.. ఔనని చెప్పినట్లు వివరించారు. భారత అధికారులు, అమిత్ షా ప్రమేయం ఉన్నదని కెనడా అధికారులు చెప్పారంటూ ఇటీవల వాషింగ్టన్ పోస్ట్ పత్రిక ఇటీవల ఓ కథనం ప్రచురించింది. అయితే, కెనడా అధికారులు మాత్రం ఇందుకు ఆధారాలు చూపడంలో విఫలమయ్యారు. ఈ వ్యవహారంపై భారత్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.





## చేతులు జోడించి కోరుతున్నా.. బకాయిలివ్వండి

'కేంద్రాన్ని చేతులు జోడించి వేడుకుంటున్నా.. రాష్ట్రానికి రావాల్సిన బొగ్గు బకాయిలు రూ.1.36 లక్షల కోట్లు విడుదల చేయండి' అని జార?ండ్ సీఎం హేమంత్ సోరేన్ అన్నారు. ప్రధాని మోదీ, అమిత్ షా జార?ండ్ ఎన్నికల ప్రచారానికి రాబోతున్న నేపథ్యంలో శనివారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సోమవారం జార?ండ్‌లో రెండు ర్యాలీల్లో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. అమిత్ షా ఆదివారం మూడు సభల్లో పాల్గొని ప్రసంగించనున్నారు. 'ప్రధాని, కేంద్ర హోంమంత్రి జార?ండ్‌కు వస్తున్నారు. రాష్ట్రానికి రావాల్సిన బొగ్గు బకాయిలను వెంటనే అందజేయాలని వారిని చేతులు జోడించి కోరుతున్నా. ఈ నిధులు రాష్ట్రానికి ఎంతగానో అవసరం' అంటూ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

ఎయిర్ ఇండియా విమానంలో మందుగుండు తూటా విమానాలకు వరుస బెదిరింపుల వేళ ఎయిర్ ఇండియా విమానంలో మందుగుండు కాట్రిడ్జ్(తూటా) లభించడం కలకలం రేపింది. అక్టోబర్ 27న దుబాయ్ నుంచి న్యూఢిల్లీ వచ్చిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ916లోని సీటు పాకెట్‌లో ఇది దొరికినట్టు ఎయిర్ ఇండియా అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.




## ఎయిర్ ఇండియా విమానంలో మందుగుండు తూటా

విమానాలకు వరుస బెదిరింపుల వేళ ఎయిర్ ఇండియా విమానంలో మందుగుండు కాట్రిడ్జ్(తూటా) లభించడం కలకలం రేపింది. అక్టోబర్ 27న దుబాయ్ నుంచి న్యూఢిల్లీ వచ్చిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ916లోని సీటు పాకెట్‌లో ఇది దొరికినట్టు ఎయిర్ ఇండియా అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. అప్పటికే ప్రయాణికులు అందరూ దిగిపోయారని పేర్కొన్నారు. కాట్రిడ్జ్ దొరికిన వెంటనే ఎయిర్‌పోర్టు అధికారులకు సమాచారం అందించినట్టు తెలిపారు. ఈ ఘటనకు రెండు రోజుల ముందు నేపాల్ నుంచి న్యూఢిల్లీ రావాల్సిన ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. నాలుగు గంటల తనిఖీల అనంతరం బెదిరింపు కాల్ ఉత్తదేనని తేల్చారు.

## ఏసీఐ-ఏపీఏసీ, మిడిల్ ఈస్ట్ చీఫ్‌గా ఎస్‌జీకే కిశోర్



జీఎమ్మార్ గ్రూప్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఎస్‌జీకే కిశోర్.. ప్రపంచ విమానాశ్రయ నిర్వాహకుల అత్యున్నత సంఘం ఎయిర్‌పోర్ట్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ (ఏసీఐ)లోని ఏపీఏసీ, మిడిల్ ఈస్ట్ విభాగాల నూతన అధ్యక్షుడిగా నియమితులయ్యారు. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి ఈ నియామకం అమల్లోకి వస్తుందని శనివారం జీఎమ్మార్ గ్రూప్ ఓ ప్రకటనలో తెలియజేసింది. హాంకాంగ్ ప్రధాన కేంద్రంగా ఈ ఆసియా పసిఫిక్, మిడిల్ ఈస్ట్ ఏసీఐ విభాగం నడుస్తున్నది. ప్రస్తుతం కిశోర్ జీఎమ్మార్ ఎయిర్‌పోర్ట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్న విషయం తెలిసిందే.

## ఒక ఎన్నికల్లో పనిచేస్తే 100 కోట్లు తన ఫీజు వెల్లడించిన ప్రశాంత్ కిశోర్




ఎన్నికల వ్యూహకర్తగా పేరొందిన ప్రశాంత్ కిశోర్, తన ఫీజు ఎంతన్న దానిపై మొదటిసారి పెదవి విప్పారు. ఒక పార్టీ లేదా ఒక రాజకీయ నేత కోసం ఒక్క ఎన్నికల్లో పనిచేస్తే..తన ఫీజు రూ.100 కోట్లు లేదా అంతకన్నా ఎక్కువే ఉంటుందని తాజాగా ప్రకటించారు. 'జన్ సురాజ్' పార్టీని స్థాపించిన ఆయన బీహార్‌లో నాలుగు అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 13న జరగనున్న ఉప ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టారు. శనివారం ఎన్నికల సభలో ఆయన ప్రసంగిస్తూ 'ఎన్నికల ప్రచారానికి నిధులు ఎలా వస్తాయని ప్రజలు తరుచూ నన్ను అడుగుతున్నారు. నేను అంత బలహీనుడిగా కనిపిస్తున్నానా? ప్రచారానికి అవసరమయ్యే టెంట్లు వేసుకునే డబ్బు నా వద్ద లేదని మీరు అనుకుంటున్నారా? ఒక్క ఎన్నికల్లో వ్యూహకర్తగా నా ఫీజు రూ.100 కోట్లు. అంతకన్నా ఎక్కువే ఉంటుంది. నా వ్యూహాల వల్ల 10 రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఏర్పడ్డాయి' అని అన్నారు.



## 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు!

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు నిర్వహించవచ్చని సంబంధిత వర్గాలు శనివారం వెల్లడించాయి. జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు మొదలైనవి సభ ముందుకు రాబోతున్నట్టు తెలిపాయి. ఈ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదింపజేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. గురుగావ్ ఎన్నికల ప్రచారంలోనూ ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు.



## సీలింగ్ ఫ్యాన్ల వితరణ

( ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ నవంబర్ 2)

కరీంనగర్ మండలం ఇరుకుల్ల గ్రామంలో స్వశక్తి మహిళా సంఘ భవనంలో స్వర్గీయ ముత్యం లక్ష్మి ముత్యం వీరయ్య గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు ఇరుకుల్ల మాజీ ఉపసర్పంచ్ ముత్యం శంకర్ గౌడ్ ఆరు సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేశారు.ఈ సందర్భంగా ముత్యం శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి తమను ఉన్నత విద్య చదివించి ఉన్నత స్థానానికి తీసుకు రావడం వల్ల మేము ఈరోజు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. వారి కష్టార్జితంతోనే తాము ఈ స్థాయికి చేరుకున్నామని అన్నారు. వారి ఆశీస్సులు మాకు ఎల్లవేళలా ఉండాలనిఅన్నారు. ప్రతి ఒక్కరు పిల్లలకు విద్యాబుద్ధులు క్రమశిక్షణ నేర్పి ఉన్నత స్థానాలకు ఎదిగే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి ఏ పావని, గ్రామ సంఘం కార్యదర్శి పుష్పలత గ్రామ మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి

మండల కేంద్రంలోని చిలాపూర్ గ్రామానికి చెందిన పరకాల పోచయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మరియు పోతారం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట సంపత్ తండ్రి పుట్ట నర్సయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులు పరకాల ఎల్లయ్య,టీచర్ పరకాల శ్రీనివాస్,పుట్ట సంపత్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వీరితో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్,మాజీ ఎంపీటీసీ దుంబాల రాజా మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాగుల మొండయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు పంతం శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు పవ్వాడి మల్లికార్జున్,ఎర్రవెల్లి శ్రీనివాస్,లింగాల తిరుపతి,మహిళా నాయకురాలు అబ్బిడి స్వరూప,ఎల్లుమెట్ల తార,బండిపెల్లి బాలయ్య, బీఆర్ఎస్ పోతారం గ్రామ యూత్ అధ్యక్షులు మొగిలి తిరుపతి, దామెర శ్రీనివాస్,తిపిరిశెట్టి నారాయణ తదితరులు కలరు.

## సామాన్యునికి అభివృద్ధి ఫలాలు అందించింది బి ఆర్ సే

### భీమదేవరపల్లి మాజీ జెడ్పీటిసి వంగ రవీందర్ గౌడ్

భీమదేవరపల్లి ( ప్రజా తీర్పు విలేఖరి ) నవంబర్ 2



గత టిఆర్ఎస్ ప్రభుత్వం లోని అమలు చేసిన ప్రభుత్వ పథకాలు కిందిస్థాయి వర్గాల సామాన్యులకు అందాయని భీమదేవరపల్లి మాజీ జడ్పీటీసీ సభ్యుడు వంగ రవీందర్ గౌడ్ స్పష్టం చేశారు శనివారం నాడు ఆయన భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోసపూరితమైన హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ప్రభుత్వం ఏర్పడి ఏడాదిక వస్తున్న ఎన్ని హామీలు నెరవేర్చారు తెలపాలని ఆయన డిమాండ్ చేశారు ప్రతి ఇంటిలోని మహిళ కు 2500 రూపాయలు ఇస్తామని పెన్షన్లు పెంచుతామని నిరుపేదలకు గృహాలు కట్టిస్తామని లెక్కలేని వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయలేక ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజా క్షేత్రంలో నిలదీస్తామని వంగ రవీందర్ గౌడ్ స్పష్టం చేశారు రాబోవు రోజుల్లో ఉద్యమాల ద్వారా ప్రజల్లోకి వెళ్లి స్థానిక సంస్థల్లో విజయం సాధించి ప్రభుత్వానికి గుణపాఠం చెప్తామని వంగ రవీందర్ గౌడ్ స్పష్టం చేశారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి.

(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 02)

కుబీర్ మండలంలోని రంజిని గ్రామానికి చెందిన పుప్పల హరిచరణ్ కు సుమారు 38వేల 500 రూపాయిల సీఎం సహాయనిధి చెక్కును మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి శనివారం బాధితునికి అందజేశారు. చెక్కు మంజూరు చేసి ఇచ్చినందుకు లబ్ధిదారుడు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుబీర్ మండల మాజీ ఎంపీపీ తూమ్ రాజేశ్వర్,మాజీ జెడ్పిటిసి శంకర్ చౌహన్ మాజీ సర్పంచులు దత్తు గౌడ్,దత్తురం పటేల్, హైమద్ పాషా, మాజీ ఏఎంసీ చైర్మన్ కందూర్ సంతోష్, ఎంపీటీసీలు హన్మాండ్లు, అనిల్. కోరల్ల మల్లేష్ అర్జున్ నాయక్ సాకలి దినేష్ పుప్పాల హన్మాండ్లు ఉన్నారు.




# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి..

### రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

### జిల్లాలో 97 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు....

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 02)



వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు శనివారం హైదరాబాదు నుంచి రాష్ట్ర పౌర సరఫరాల ప్రత్యేక కార్యదర్శి దేవేందర్ సింగ్ చౌహాన్ తో కలిసి ఆయన వరి ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఇప్పటికే అన్ని జిల్లాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సన్న, దొడ్డు రకాల ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ధాన్యం భద్రపరచు గోదాములు వేరువేరుగా ఉండెలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం రాష్ట్ర పౌర సరఫరాల ప్రత్యేక కార్యదర్శి దేవేందర్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సేకరించిన ధాన్యానికి సంబంధించిన వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు నేరుగా వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. కొనుగోలుకు సంబంధించిన వివరాల రిపోర్టులను ఎప్పటికప్పుడు తమకు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 287 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు గాను, ఇప్పటివరకు 97 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రెండు రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రతీ కొనుగోలు కేంద్రంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు, టార్పలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు తమ ధాన్యం తడవకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ధాన్యం బస్తాల కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇంటింటి సమగ్ర సర్వేకు సంబంధించి ఏర్పాట్లపై రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సందీప్ సుల్తానియా హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో సర్వేకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాల వారీగా ఇంటింటి సమగ్ర సర్వేకు సంబంధించి ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే నిర్వహణకు సరిపడినంతమంది ఎన్యుమరేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, కంప్యూటర్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే ఇంటింటి సమగ్ర సర్వేకు సంబంధించి హౌస్ లిస్టింగ్ ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లందరికీ శిక్షణను పూర్తి చేశామని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులచే సర్వే ను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలోనే వీరందరికీ శిక్షణను కల్పిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సీపీఓ జీవరత్నం, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఏడి మార్కెటింగ్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కటింగ్ లేకుండా ప్రతి గింజకు మద్దతు ధర చెల్లిస్తాం

### ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదే

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ నవంబర్ 2)

సుల్తానాబాద్ మండలం నరసయ్యపల్లి, బొంతకుంటపల్లి, గర్రెపల్లి, భూపతిపూర్, ఐతరాజ్ పల్లి, దుబ్బపల్లి గ్రామాల్లో సింగిల్ విండో, ఐకెపి ల ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఏలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేపించే బాధ్యత తనది అన్నారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. సన్నవడ్లు వేసుకోమని చెప్పి రైతులను దివాలా తీయించింది బీఆర్ఎస్ కాదా అని ఆయన విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. అలాగే, సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 5 వందల చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఎన్ని క్వింటాళ్ల సన్నవడ్లు అమ్మితే రైతులకు పరిమితి లేకుండా క్వింటాల్ కు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.నాణ్యమైన నిర్ణీత తేమతో కూడిన వడ్లను తీసుకువచ్చే బాధ్యత రైతులదని అన్నారు. సెంటర్లలో వడ్లను కాంట వేసిన అనంతరం రైతులు రసీదులు తీసుకొని నిరంధిగా వెళ్లవచ్చని పేర్కొన్నారు. సెంటర్ల ఇన్చార్జిలు ఇలాంటి తేడాలు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది చేసేది లేదని స్పష్టం చేశారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల వడ్ల కటింగ్ లకు స్థానం లేకుండా చేశామని చెప్పారు. ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నంతకాలం ఇదే పద్ధతిని కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు మండల అధ్యక్షులు చిలుక సతీష్,జానీ ప్రజాప్రతినిధులు,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.





# రైస్ మిల్లర్లు రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ .

(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 02)

వరి ధాన్యం కొనుగోళ్ల విషయం లో రైస్ మిల్లర్లు రైతులకు కోత విధిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సైతం కోత విధించవద్దన్నారు.శనివారం భైంసా మండలం లోని దేగాం, వలేగాం, కుంసరా, ఎగ్గామ్, వానల్పాడ్, పెండ్ పెల్లి గ్రామాల్లో పి.ఎ.సి.ఎస్, డి.సి.ఎం.ఎస్. ల ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కోత విధించవద్దని రైతుల పక్షాన జిల్లా కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని, అక్రమాల నివారణకు విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేశారన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యా, వైద్యం, రైతాంగానికి సాగునీరు అందించడమే ధ్యేయంగా తాను పనిచేస్తున్నానని దశలవారీగా సమస్యల పరిష్కారానికి పాటుపడతానన్నారు.దేగాం గ్రామానికి చెందిన నాయకులు పలు సమస్యలు విన్నవించడంతో సిరాల ప్రాజెక్టు ద్వారా దేగాం రైతంగానికి సాగునీరు అందిస్తానన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను,పరిష్కరించేందుకు తనవంతుగా పాటుపడతానన్నారు. కార్యక్రమాల్లో పిఎసిఎస్ చైర్మన్ ఆ మెడ దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, నాయకులు సోలంకి భీమ్రావు, సాంళి రమేష్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగాధర్, గణేష్ పటేల్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు దిగంబర్, సాయినాథ్, ప్రసాద్, చందర్ పటేల్, సాయ రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, పిఎసిఎస్ సెక్రటరీ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

# పగలు...పంతాలతో సాధించిదేమి లేదు

## కలిసికట్టుగా అభివృద్ధి చేద్దాం

### గత పాలనలో ప్రోటోకాల్ పాటించలేదు

### కమీషన్లకు కక్కుర్తి పడి కేంద్ర నిధులను డైవర్ట్ చేశారు

### కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ నవంబర్ 2)**

" పగలు, పంతాలు, రాజకీయ కక్షల " తో సాధించేదేమీ లేదు. కార్యకర్తలు కొట్టుకోవడం, గొడవలు పడటం తప్ప. ఎన్నికల వరకే రాజకీయాలు. ఆ తరువాత రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధి చేసుకుందాం. ప్రజల ఆకాంక్షలను నెరవేరుద్దాం" అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడూ ప్రోటోకాల్ పాటించలేదని, కేంద్రం మంజూరు చేసిన నిధులను కూడా దారి మళ్లించిందని మండిపడ్డారు. కమీషన్లు, పేరు ప్రఖ్యాతలకే ప్రాధాన్యమిచ్చిందే తప్ప నిబంధనల ప్రకారం పనిచేయలేదని, అధికారులను కూడా పనిచేసుకోనివ్వ లేదని అన్నారు. శనివారం ఉదయం చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండల కేంద్రానికి విచ్చేసిన బండి సంజయ్ స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభతో కలిసి రూ. 25 కోట్ల వ్యయంతో మల్యాల చౌరస్తా నుండి కాచారం వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా నేతలతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రోటోకాల్ ప్రకారం కార్యక్రమాన్ని పూర్తి చేయడాన్ని గమనించిన బండి సంజయ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా రోజుల తరువాత ప్రోటోకాల్ ను పాటించడం కన్పించింది. ఇది మంచి వాతావరణం. అధికారులు కూడా ఆనందంగా ఉన్నారు. గతంలో ఎట్లుందో మీరు చూశారు. గత బీఆర్ఎస్ పాలనలో ప్రోటోకాల్ పాటించలే. నిబంధనలను ఉల్లంఘించారు. కమీషన్లకే పరిమితమై పనులు చేయలేదు. నిబంధనలు పాటించలే. అధికారులను కూడా పని చేయకుండా ఒత్తిడి తెచ్చారు. పేరు ప్రఖ్యాతులకే బీఆర్ఎస్ ప్రాధాన్యతనిచ్చింది. కమీషన్లు దండుకున్నారు. గతంలో కేంద్రం మంజూరు చేసిన నిధులను దారి మళ్లించారని మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఎన్నికల వరకే రాజకీయాలు నియోజక వర్గ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాలన్నదే మా అభిమతం అన్నారు. ఈసారి కేంద్రం ఇచ్చిన నిధులను సద్వినియోగ%శీ% అయ్యేలా మంజూరు చేసిన రూ. 25 కోట్ల నిధులను మల్యాల నుండి కాచారం వరకు డబుల్ లేన్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని అన్నారు. రోడ్డు విస్తరణ కోసం నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ గారికి, నితిన్ గడ్కారీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి గడ్కరీ అత్యధిక నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. రోడ్డు విస్తరణ పనుల విషయంలో సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు అభినందనలు తెలిపారు.

## నియోజకవర్గం సమస్యలపై టీజేఎస్ కృషి చేస్తుంది...!

### తెలంగాణ జన సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకర్రావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 02**

భద్రాచలం నియోజకవర్గం సమస్యలపై తెలంగాణ జన సమితి కృషి చేస్తుందని తెలంగాణ జన సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్రావు అన్నారు. శనివారం ఆయన తెలంగాణ తొలి తరం మలితరం ఉద్యమ నాయకుడు, విశ్రాంత ప్రిన్సిపల్ తిప్పనసిద్దులు గృహంలో తెలంగాణ జన సమితి క్రియాశీలక సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల టీజేఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సార్ భద్రాచలంలో పర్యటించి ప్రజల నుండి వినతులను స్వీకరించారని, వాటి పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి త్వరలోనే సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. భద్రాచలంలోని గిరిజన గురుకులాన్ని కోదండరాం సార్ సందర్శించినప్పుడు అక్కడి విద్యార్థినిలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారం కోసం తన ఎమ్మెల్సీ నిధుల నుండి రూ 15 లక్షలు కేటాయించనున్నట్లు ఆయన వివరించారు. ముఖ్యంగా విద్యార్థినిలు టాయిలెట్లు, త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలపడంతో ఆయన వెంటనే స్పందించడం జరిగిందన్నారు. తెలంగాణ జన సమితి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరలోనే చేపట్టి మండల కమిటీలను వేయనన్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నాయకులు నాగిరెడ్డి , రవూఫ్, భద్రాచలం మండలం అధ్యక్షులు రేపాక రామారావు గుప్తా పాల్గొన్నారు.





## విధినిర్వహణలో భాగంగా వీక్లీ పెరేడ్

### క్రమం తప్పకుండా వాకింగ్, రన్నింగ్, యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

### సంపూర్ణమైన ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు

### ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు

**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

ఈ రోజు సిద్దిపేట పెద్ద కోదూర్ గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో జిల్లాలోని సివిల్, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్, హెూంగార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ కు ఏఆర్ అడిషనల్ డీసీపీ రాంచంద్రావు హాజరై పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, స్క్వాడ్ డ్రిల్, లాఠీ డ్రిల్, మాబు లిఫ్టింగ్, ప్రదర్శనను మరియు నీట్ డ్రెస్ అవుట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ప్రతి వారం వీక్లీ పెరేడ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి, ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బాగా ఉపయోగపడుతుందని, సమయం దొరికినప్పుడు సిబ్బంది అధికారులు వ్యాయామం చేయడం అనేది చాలా ముఖ్యం అని, మంచి శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా విదులు నిర్వహించడానికి మంచి అవకాశం ఉంటుంది. ఫిట్నెస్ ను అనునిత్యం కాపాడుకోవాలన్నారు. ఇతర సమస్యలు ఏమన్నా ఉంటే పై ఆఫీసర్లకు చెప్పుకునే వీలుంటుందని. చెడు అలవాట్లకు లోనుకాకూడదు అన్నారు. పోలీసులు మంచి జీవన విధానాన్ని అవలంబించాలన్నారు. క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించాలని జిల్లాకు, తెలంగాణ పోలీస్ శాఖకి మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బందికి చేయవల సిన విధులు ,చేయకూడని పనుల గురించి పలు సూచనలు చేయడం జరిగింది. ఏదైనా వ్యక్తి గత సమస్యలు ఉన్న, డ్యూటీల వద్ద సమస్య ఉన్న, ఆరోగ్య సమస్య ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని సూచించారు. వ్యాయామాన్ని నిత్య జీవితంలోనూ భాగం చేసుకోవాలన్నారు. మరియు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్, ఇన్స్పెక్టర్లు వాసుదేవరావు, ఉపేందర్, ప్రవీణ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణ చందర్, ప్రసాద్, రాజేష్, ధరణి కుమార్, ఆర్ఎస్ఐలు రోహిత్, వెంకటరమణ, బాలకృష్ణ, ఎస్ఐలు అపూర్వ రెడ్డి, బాలకృష్ణ, చంద్రయ్య, కొమురయ్య, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ కుల గణ సర్వేను విజయవంతం చేయాలి

### డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి పూజల హరికృష్ణ చేరుకు శ్రీనివాస్ రెడ్డి

**సిద్ధిపేటజిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి,,,,,**



కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన బిసి కుల గణ సర్వేను విజయవంతం చేయాలనిడీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి పూజల హరికృష్ణ చేరుకు శ్రీనివాస్ రెడ్డి తో కలసి . సిద్ధిపేటలోని డిసిసి కార్యాలయంలో వారు మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బిసి కులగన సర్వేలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పిస్తూ వార్డు అధికారులతో కలిసి సర్వేలో పాల్గొనాలని అన్నారు. బీసీ కుల గణ సర్వే ద్వారా బీసీలు అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే కులగన సర్వే ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. బీసీ కులాలపై వారి కులవృత్తులు ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర అనేక అంశాలపై సర్వే ద్వారా తెలుస్తుందని అన్నారు. గతంలో బీసీ కులగనకు ఎన్నో కమిషన్ వేసిన ఫలితం శూన్యమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించి సాహెూసపేతమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:**

శిల్పారామం మాదాపూర్‌లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భరతనాట్యం కూచిపూడి ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి . తాళ్ తరంగ్ నర్తకీమణులు గోపిక మోహన్, ఆర్ద్ర, స్వాదన, అస్వతే, అపర్ణ లు భరతనాట్య ప్రదర్శనలో ప్రదర్శించిన అంశాలు భరతనాట్య కీర్తనం, వర్ణం, మాతే కూచిపూడి నృత్య ప్రదర్శనలో అరుణోదయ కళా సమితి శ్రీమతి లత మంజూష గౌతన శిష్య బృందం వర్ష, సహస్ర, పంట శ్రీ, నిత్యా, దీక్షిత, సింధు, మానస, విజయ, మొదలైన వారితో వినాయక స్తుతి, జతి స్వరం, అయిగిరి నందిని, తరంగం, అష్టలక్ష్మి, అన్నమాచార్య కీర్తన, స్వాగత నృత్యం, తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.



## హెూంగార్డు ఆఫీసర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం : ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, నవంబర్ 02**

నిత్యం ప్రజలకు సేవలు అందిస్తూ,శాంతిభద్రతల పరిరక్షణ కోసం పాటుపడే పోలీసులకు సహాయకారులుగా పనిచేసే హెూంగార్డు ఆఫీసర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని హెూంగార్డ్స్ సమస్యలను అసోసియేషన్ తరపున వినతిపత్రం రూపంలో ఎస్పీ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెూంగార్డు ఆఫీసర్స్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని ఆస్పత్రుల్లో,విద్యా సంస్థల్లో ఫీజుల రాయితీ గురించి యాజమాన్యాలతో చర్చిస్తామని తెలియజేసారు. జిల్లాలో పనిచేసే హెూంగార్డ్ ఆఫీసర్స్ అందరూ క్రమశిక్షణతో,సమయపాలన పాటిస్తూ తమ తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఉద్యోగ పరంగా మరియు వ్యక్తిగత పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,హెూమ్గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,ఎంటిఓ సుధాకర్, హెూంగార్డ్స్ అసోసియేషన్ సభ్యులు మరియు తదితరులు పాలోన్నారు.



## అప్పెరల్ పార్కు గోదాములలో ధాన్యం నిల్వకు చర్యలు:

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని అప్పెరల్ పార్కు గోదాములలో నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులకు సూచించారు. శనివారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇంటర్మీడియట్ గోదాముల్లో ధాన్యం నిల్వ చేసేందుకు అనుకూలంగా ఉన్న అప్పెరల్ పార్క్ గోదాములను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో రైతుల వద్ద నుంచి ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని భద్రపర్చేందుకు ఇంటర్మీడియట్ గోదాములను పరిశీలించామని, కొనుగోలు చేసిన ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ అప్పెరల్ పార్క్ గోదాములలో 3 లక్షల మెట్రిక్ట్ టన్నులకు పైబడి నిలువ చేసే సామర్థ్యం కలదని ఆయన పేర్కొన్నారు.

## జమ్ముకాశ్మీర్‌లో జంట ఎన్‌కౌంటర్లు

### ముగ్గురు ఉగ్రవాదుల హతం

### నలుగురు భద్రతా సిబ్బందికి గాయాలు

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లో శనివారం జరిగిన జంట ఎన్‌కౌంటర్లలో లష్కరే తోయిబా కమాండర్ సహా ముగ్గురు ఉగ్రవాదులు మృతి చెందారు. నలుగురు భద్రతా సిబ్బంది తీవ్రంగా గాయపడ్డారు. శ్రీనగర్ జిల్లా ఖన్యార్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్తాన్ లోని లష్కరే తోయిబా కమాండర్ ఉస్మాన్ లష్కరీ హతమైనట్లు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ వికె బర్డి చెప్పారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు సిఆర్‌పిఎఫ్ జవాన్లు, ఇద్దరు పోలీసులు గాయపడినట్లు పేర్కొన్నారు. ఖన్యార్ ప్రాంతం లో ఉగ్రవాదులు దాక్కున్నారన్న సమాచారంతో భద్రతా సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారని, దీంతో భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపాయని అధికారులు తెలిపారు. అనంతనాగ్ జిల్లా హల్కన్‌గలి ప్రాంతంలో మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు మరణించారు. వీరిలో ఒకరు విదేశీయుడని అధికారులు తెలిపారు.



## సమగ్ర కులగణన సర్వేను విజయవంతం చేయండి..

### పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు.

### కులగణన చరిత్రలో ఒక మైలురాయి.

### పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేని పనులు పది నెలల్లో చేసి చూపించాం.

### వోడితల ప్రణవ్..

**తిరునగరి ఆంజనేయ స్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కులగణన సర్వే ఒక బృహత్తర కార్యక్రమమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ అన్నారు.కరీంనగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విస్తృతస్థాయి సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ఆయన పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారి భవిష్యత్తును నిర్ణయించేవని ఇందుకు ముందుగా ప్రభుత్వం చేపడుతున్న కులగణన సర్వేను ప్రతి ఒక్కరూ పాల్గొనేలాగా అందరూ కృషి చేయాలని కోరారు.ఈ సర్వే పట్ల అవగాహన లేని నాయకులు ఊర్లో పెళ్లికి కుక్కల హడవిడిలా ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని,సంబంధం లేని విషయాలకు ముడి పెట్టుకొని మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన పది నెలల్లో చేసి చూపెట్టమని ఇది ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పురుమల్ల శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యే అరేపల్లి మోహన్,సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ సత్తు మల్లేష్,మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తిట్ల పురాణాలకు బ్రాండ్ అంబాసిడర్లు బిఆర్ఎస్ లీడర్లు

### మాజీ ఎంపీ వినోద్ రావు కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం ఒరగబెట్టింది ఏమిలేదు

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ నవంబర్ 2)**



పార్లమెంట్ పరిధిలో కేంద్రమంత్రి బండి సంజయ్ చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక వినోద్ రావు పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడు కృష్ణారావు ఆరోపించారు. ప్రజల కోసం పనిచేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించని వినోద్ రావుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ని విమర్శించే అర్హత లేదని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ వినోద్ రావు కేంద్రమంత్రి బండి సంజయ్ పై చేసిన అనవసర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు కృష్ణారావు తెలిపారు. బండి సంజయ్ అనవసరంగా ఎవరిపై నోరు జారే వ్యక్తి కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై , బిజెపి గురించి అనవసర వ్యాఖ్యలు చేసేవారికి ఆయన రీతిలో గతంలో కానీ , ఇప్పుడు కానీ సమాధానం చెబుతున్నారని, అవి తిట్లంటే ఎలా అవుతాయని ప్రశ్నించారు. అసలు తిట్ల పురాణాలకు బ్రాండ్ అంబాసిడర్లు బిఆర్ఎస్ నేతలు, వారి పార్టీ అధినేతలేనని విషయం వినోద్ రావు గుర్తుపెట్టుకుని మాట్లాడితే మంచిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కీలక భూమిక పోషించిన బిజెపి నేడు రాష్ట్ర అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తుందన్నారు. ఆదిశగానే తెలంగాణ అభివృద్ధి కోసం నిధుల కేటాయింపులు జరుగుతున్నాయని అన్నారు. పదేళ్లలో తెలంగాణ దిశా దశ మార్చడానికి ఎంతో కృషి చేసిందన్నారు. తెలంగాణలోని అన్ని రంగాలు అభివృద్ధి సాధించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. ముఖ్యంగా ఇక్కడి రహదారుల నిర్మాణ విషయంలో రాజీ పడకుండా వేలకోట్లతో అభివృద్ధి పనులు చేపడుతుంటే బిఆర్ఎస్ నేత , మాజీ ఎంపీ వినోద్ రావు స్వాగతించాల్సింది పోయి , అనవసర రాద్ధాంతం చేస్తూ, ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు వినోద్ రావుకు గుర్తుకు రాని అంశాలు, పనులు ఇప్పుడు ఎందుకు గుర్తుకు వస్తున్నాయో సమాధానం చెప్పాలన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో , కేంద్ర ప్రభుత్వ సహకారంతో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో వేలకోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అందులో రైల్వే, నేషనల్ హైవేలు, డబుల్ రోడ్ల నూతన రహదారుల నిర్మాణాలు జరుగుతుంటే వినోద్ రావు జీర్ణించుకోలేక చౌకబారు పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రమంత్రి బండి సంజయ్ అభివృద్ధి పనులు చేయిస్తున్నారని , ఈ విషయంలో అనవసర రాద్ధాంతాలు , రాజకీయాలు చేయడం వినోద్ రావు మానుకుంటే మంచిదన్నారు. గతంలో ఎంపీగా ఉన్న సమయంలో వినోద్ రావు ఒరగబెట్టింది ఏమీ లేదని ఆయనకు ప్రజలు రెస్ట్ ఇచ్చారన్నారు. రాజకీయ నిరుద్యోగిగా ఉన్న వినోద్ రావు ప్రజల కోసం మాట్లాడాలనే ఆలోచన ఉంటే , ఆరుగ్యారెంటీలను అమలు చేయని , ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడితే ప్రజలు హర్షిస్తారు కానీ , ప్రజల కోసం పనిచేసే కేంద్రమంత్రి బండి సంజయ్ పై అనవసరంగా నోరు పారేసుకుని మాట్లాడితే రాబోయే రోజుల్లో ప్రజలే ఆయనకు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

### రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి

### రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు..

### ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని,కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ద ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూలి, జిల్లాలో ఇప్పటివరకు 175 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, నేడు మరో 73 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామని, సిరిసిల్ల జిల్లాలో అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లకు గాను ఆపీరియల్ పార్క్ వద్ద స్పేస్ అందుబాటులో ఉందని, రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు.అనంతరం జిల్లాలో ప్రారంభించని 73 కొనుగోలు కేంద్రాలను సాయంత్రం నాటికి ప్రారంభించాలని కలెక్టర్ జిల్లా సహకార అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఖీమ్యా నాయక్, డిఎం సివిల్ సప్లై రజిత, డి.సి ఎస్. ఓ. వసంత లక్ష్మి ,డి సి ఓ రామకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2025 నాటికి నరేగా క్రింద మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలి

### రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)

**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి,,,**



శనివారం హైదరాబాద్ రాష్ట్ర సచివాలయం నుంచి నరేగా పనులు, ఇందిరా మహిళా శక్తి, రోడ్డు నిర్మాణ పనులు పై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క)మార్చి 2025 నాటికి నరేగా క్రింద మంజూరు చేసిన పనులు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం హైదరాబాద్ రాష్ట్ర సచివాలయం నుంచి నరేగా పనులు, ఇందిరా మహిళా శక్తి, రోడ్డు నిర్మాణ పనులు పై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గ్రామాలలో గ్రామీణ ఉపాధి హామీ పనుల క్రింద మంజూరైన పనులు త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో రోడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల నిర్మాణం, మౌళిక వసతుల కల్పన కోసం మంజూరు చేసిన నిధులను మార్చి 2025 లోపు ఖర్చు చేయాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తూ 17 రకాల వ్యాపార యూనిట్ల ఏర్పాటులో అవసరమైన సహాయ, సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు. గ్రామాలలో ప్రతి ఇంటిలో టాయిలెట్ ఉండే విధంగా చూడాలని, నూతనంగా నిర్మాణ అవుతున్న ఇండ్లలో స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద టాయిలెట్లు నిర్మించాలని పేర్కొన్నారు. గ్రామాలలో అవసరమైన చోట సామూహిక టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని. రాబోయే 4 నెలలో చేపట్టే పనులకు పక్కా ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. గ్రామాలలో అవసరమైన చోట చిన్న, చిన్న చెక్ డ్యాంలను నిర్మించాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పనులు చేపట్టాలని, గ్రామ సభలను ఏర్పాటు చేసి అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో నిర్దేశించుకుని చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో వ్యవసాయ పొలాలకు అవసరమైన రోడ్డు నిర్మాణ పనులను పొలం బాటలు కార్యక్రమం కింద చేపట్టాలని, అవసరమైన మొక్కలు నర్సరీలో పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి డిఆర్డిఓ ఇతర అధికారులు పాల్గోన్నారు.

## 100 డయల్ కాల్‌తో ఎటిఎం దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తి నీ పట్టుకొన్న పోలీసులు

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 02)**

నిర్మల్ పట్టణం కెనరా బ్యాంక్ లో శనివారం తెల్లవారుజామున ఒక గుర్తు తెలియని వ్యక్తి దొంగతనం చేయడానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని గమనించిన కెనరా బ్యాంక్ మేనేజర్ డయల్ 100 కు కాల్ చేసి డాక్టర్ లైన్ లో గల ఏటీఎం లో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి దొంగతనానికి ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. తక్షణమే స్పందించిన పోలీసులు రాత్రి పెట్రోలింగ్ డ్యూటీ లో ఉన్న ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ వెళ్లి సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించి దగ్గర ప్రదేశాలలో వెతకగా బస్ స్టాండ్ దగ్గర వెల్మల్ బొప్పరం గ్రామానికి చెందిన కుంచం గంగాధర్ నీ గుర్తించి పట్టుకున్నారు. డయల్ 100 కాల్ కి తక్షణమే స్పందించి చాకచక్యంగా దొంగని వెనువెంటనే పట్టుకొన్న ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ నీ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రశంసించారు.



# ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు

### ప్రభుత్వాస్పత్రిలో పండ్లు పంపిణి చేసిన జయపాల్ రెడ్డి సరిత

**తిరునగరి ఆంజనేయ స్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**

హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను జయన్న ఫౌండేషన్ నిర్వాహకులు, సింగాపూర్ మాజీ ఎంపీటీసీ గుడిపాటి జయపాల్ రెడ్డి సరితల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన 34 కిలోల జన్మదిన కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణి చేసి బల్మూరి వెంకట్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా సుమారు 98 మంది యువకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తాన్ని దానం చేశారు. ఈ కార్యక్రమంలో జయపాల్ రెడ్డి సరితలు మాట్లాడుతూ... విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఎన్ ఎస్ యు ఐ పక్షాన



పోరాడుతూ ఎన్ ఎస్ యు ఐ నాయకునిగా, రాష్ట్ర అధ్యక్షులుగా ప్రస్తుతం ఎమ్మెల్సీగా అంచలంచలుగా ఎదిగి కాంగ్రెస్ పార్టీలో బల్మూరి వెంకట్ మంచి గుర్తింపు పొందారని కొనియాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని, వెంకట్ తో పాటు తాను కూడా ఉద్యమంలో పాల్గొన్న సందర్భాన్ని గుర్తు చేశారు. ఇలాగే ప్రజలకు సేవలందిస్తూ భవిష్యత్లో ఉన్నత పదవులు పొందాలని, ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మరిన్ని ఆకాంక్షించారు. రక్తదానం చేసిన యువకులను, కార్యకర్తలను అభినందిస్తూ మనం ఇచ్చే రక్తం ఆపదలో ఉన్న ఇతరుల ప్రాణాలను కాపాడుతుందని, ప్రతి



ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలని కోరారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో సుమారు 60 మంది రోగులకు, డయాలసిస్ పేషెంట్లకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీసెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం, చెల్పూర్ మాజీ సర్పంచ్ పోలంపెల్లి శ్రీనివాసరెడ్డి, జమ్మికుంట అధ్యక్షులు కసుబోసుల వెంకన్న, మండల అధ్యక్షులు రాజేశ్వర్రావు, జేఏసి నాయకులు వెల్పుల రత్నం, వెల్పుల ప్రభాకర్, ప్రజా సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకే సమగ్ర కుటుంబ సర్వే

## సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### త్వరలోనే నియోజకవర్గాల వారిగా సమావేశాలు

### రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**( వాకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ నవంబర్ 2)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం మేరకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టనున్న నేపథ్యంలో శనివారం కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కరీంనగర్ హుజురాబాద్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు పురుమల్ల శ్రీనివాస్ ఒడితల ప్రణవ్ బాబు, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లాకు చెందిన ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సమగ్ర కుల గణన ఇంటింటి సర్వే ఆవశ్యకత ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ జిల్లా కాంగ్రెస్ నేతలు కుల గణన చేసే ఎన్రోల్మెంట్ అధికారులతో ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాల్సిన అంశాల పై కార్యకర్తలకు వివరించడం జరిగింది. రాష్ట్రంలో 80-90 వేల మంది క్షేత్ర స్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేస్తారని అన్నారు.ప్రతి ఒక్కరు 150 ఇల్ల వివరాలు సేకరిస్తారని మంత్రి పేర్కొన్నారు. 56 ప్రశ్నలతో ఒక ప్రశ్నపత్రం తయారు చేసినట్టు తెలిపారు. కరీంనగర్ జిల్లాలో 3 లక్షల 70 వేల ఇళ్లకు 2500 మంది సర్వే చేస్తారని అన్నారు.ప్రభుత్వం నుండి సర్వే చేస్తున్న అధికారులతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇతర నేతలు ఒక టీంగా ఏర్పడి ఇందిరమ్మ కమిటీ ,బీసీ సెల్ ,ఎస్సి సెల్ ఇతర కాంగ్రెస్ పార్టీ నేతలు వారికి అండగా వెళ్లి కుటుంబాలకు కుల గణన సర్వే పై చెప్పాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేపడతాం అని ప్రజలకు వివరించాలని అన్నారు. కుల గణన మన బాడి కి ఎక్స్ రే లాగ ప్రజలకు న్యాయం చేయడానికి ఉపయోగ పడుతుందని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, కార్యనిర్వహక అధ్యక్షుడు , శాసన సభా ప్రతిపక్ష నేత వారి కుటుంబ సభ్యులే అని అందులో ఒక పదవి బీసీ లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి సమస్యలు పరిష్కారం చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో కూర్చొని మాట్లాడుకుందామని అన్నారు. బిఆర్ఎస్, బీజేపీ నేతలను గ్రామాల్లో గట్టిగా నిలదీయాలని పిలుపు నిచ్చారు. బీఆరెస్ లక్ష రూపాయల రుణమాఫీ ఐదు సంవత్సరాలు చేస్తే తమ ప్రభుత్వం 2 లక్షల లోపు ఉన్న వారికి రుణమాఫీ చేశామని అన్నారు. రెండు లక్షల పైన ఋణం ఉన్నవారు పై మొత్తాన్ని చెల్లిస్తే మిగిలిన రెండు లక్షలు ప్రభుత్వం మాఫీ చేస్తుందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. 500 కి గ్యాస్ ,200 యూనిట్ల ఉచిత విద్యుత్ రాకపోతే ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి పిర్యాదు చేయాలని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఇల్లు లేని పేదలకు 3500 ఇల్లు ఇప్పించే బాధ్యత మన ప్రభుత్వందే అన్నారు.బండి సంజయ్ తెలంగాణ కు ఏం తెచ్చారని ప్రశ్నించారు. తెలంగాణకు ఒక్క రూపాయి కేటాయించలేదని ఆరోపించారు. బండి సంజయ్,కిషన్ రెడ్డి కేంద్ర మంత్రులుగా ఉండి ఏం చేశారో చెప్పాలని పొన్నం డిమాండ్ చేశారు. మంచి అయినా చెడు అయినా జిల్లా మంత్రిగా బాధ్యత తనదే అని అన్నారు.ఎక్కడ అవినీతి జరిగిన చర్యలు తీసుకునే సానుకూల వాతావరణం కల్పిస్తున్నట్టు తెలిపారు.చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమం తెలంగాణ నుండి ప్రారంభం అవుతుందని అన్నారు.విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచినట్టు తెలిపారు.ఈ సమావేశంలో నాయకులు బొమ్మ శ్రీరామ చక్రవర్తి, వైద్యుల అంజన్ కుమార్, సమద్ నవాబ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండితాజ్, పులి ఆంజనేయులు గౌడ్, మునిగంటి అనిల్, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్, గడ్డం విలాస్ రెడ్డి, మడుపు మోహన్, మధు,చర్ల పద్మ, అబ్దుల్ రహమాన్, బోనాల శ్రీనివాస్, ఆకారపు భాస్కర్ రెడ్డి,ఎం రాజేందర్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, వెన్న రాజ మల్లయ్య, పులి కృష్ణ, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, కుర్రపోచయ్య, కర్ర రాజశేఖర్, పత్తి కృష్ణారెడ్డి, లతోపాటు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా నగర కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## ఉగ్రవాదులను పట్టుకుని దాడులపై ప్రశ్నించండి

శ్రీనగర్ : ఉగ్రదాడులు పెరగడం వెనుక సూత్రధారులను గుర్తించడం కోసం ఉగ్రవాదులను హతమార్చడం కంటే వారిని పట్టుకోవాలని జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సి) అధ్యక్షులు ఫరూక్ అబ్దుల్లా సూచించారు. పట్టుకున్న ఉగ్రవాదులను విచారించడం ద్వారా ఈ దాడులు నిర్వహించే విస్తృత నెట్వర్క్లు, మాస్టర్మైండ్స్ గురించి తెలుస్తుందని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బుద్గామ్లో జరిగిన ఉగ్రదాడిపై దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. జమ్మూకాశ్మీర్లో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర జరుగుతోందని అనుమానం వ్యక్తం చేశారు. 'ప్రభుత్వం ఏర్పడగానే ఇలా ఎందుకు జరుగుతోంది? ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నించిన వ్యక్తులే ఇలా చేశారా? అనే సందేహం ఉంది. ఉగ్రవాదులను పట్టుకుంటే ఇలా ఎవరు చేస్తున్నారో తెలుస్తుంది. అందుకే వారిని చంపకూడదు. వారిని పట్టుకోవాలి. వారి వెనుక ఎవరున్నారో అడగాలి. ఒమర్ అబ్దుల్లాను అస్థిరపరిచేందుకు ప్రయత్నించే ఏజెన్సీ ఉందో లేదో చెక్ చేయాలి' అని అన్నారు. ఉగ్రదాడుల వెనుక పాకిస్తాన్ ప్రమేయం ఉందా లేదా అన్నది కూడా దర్యాప్తులో తెలుస్తుందని పేర్కొన్నారు.

**ఫరూక్ వ్యాఖ్యలను కేంద్రం సీరియస్‌గా తీసుకోవాలి : శరద్ పవార్**

ఫరూక్ అబ్దుల్లా ప్రకటనను కేంద్ర ప్రభుత్వం సీరియస్గా తీసుకోవాలని మహారాష్ట్రకు చెందిన ఎన్సిపి-ఎస్పి చీఫ్ శరద్ పవార్ డిమాండ్ చేశారు. నివారం బారామతిలో జరిగిన మీడియా సమావే శంలో శరద్ పవార్ మాట్లాడారు. 'జమ్మూకాశ్మీర్లో అత్యున్నత వ్యక్తి ఫరూక్ అబ్దుల్లా. జీవితమంతా అక్కడి ప్రజలకు సేవ చేశారు. ఆయన చిత్తశుద్ధి, నిజాయతీపై నాకు ఎలాంటి సందేహం లేదు. అలాంటి నాయకుడు ఏదైనా ప్రకటన చేస్తే, కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా హెూంమంత్రిత్వ శాఖ తీవ్రంగా పరిగణించాలి. పరిస్థితిని ఎలా పరిష్కరించవచ్చున్న దానిపై కసరత్తు చేయాలి' అని అన్నారు.






## క్యూబాపై దిగ్బంధనం తొలగించాల్సిందే!

### ఐరాస జనరల్ అసెంబ్లీ తీర్మానం

### 187 దేశాలు మద్దతు

### వ్యతిరేకించిన అమెరికా, ఇజ్రాయిల్

న్యూయార్క్ : క్యూబాపై అమెరికా విధించిన ఆర్థిక, వాణిజ్య, ద్రవ్య ఆంక్షలకు స్వస్తి చెప్పాలంటూ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ బుధవారం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 187 దేశాలు ఈ తీర్మానానికి మద్దతునివ్వగా అమెరికా, ఇజ్రాయిల్ వ్యతిరేకించాయి. మాల్డోవా ఓటింగ్కు గైర్హాజరైంది. మిగిలిన దేశాలన్నీ క్యూబాకు అనుకూలంగా ఓటు వేశాయి. 1991 నుండి ప్రతీ సంవత్సరం ఐరాస జనరల్ అసెంబ్లీ అత్యధిక మెజారిటీతో ఇటువంటి తీర్మానాన్ని ఆమోదిస్తూ వస్తున్నది. కోవిడ్ వల్ల 2020లో మాత్రమే తీర్మానం పెట్టలేదు. తీర్మానం పెట్టిన ప్రతిసారి ఇజ్రాయిల్, అమెరికా ఒక వైపు, మిగతా ప్రపంచమంతా ఒక వైపు ఉంటున్నాయి. జనరల్ అసెంబ్లీలో ప్రతినిధులనుద్దేశించి క్యూబా విదేశాంగ మంత్రి బ్రూనో రొడ్రిగజ్ మాట్లాడారు. అమెరికా అమలు చేస్తున్న ఆర్థిక దిగ్బంధనం వల్ల క్యూబాకు అత్యంత కీలకమైనటువంటి ఉత్పత్తుల రవాణా ఎలా నిలిచిపోతోందో వివరించారు. ఈ ఆంక్షల వల్ల అంతర్జాతీయ ఆర్థిక వనరులు అందుబాటులోకి రాకుండా పోతున్నాయన్నారు. ఉత్పత్తులు, ఆర్థిక వనరుల కొరత కారణంగా క్యూబన్ల జీవితాలకు సంబంధించిన ప్రతీ అంశమూ దెబ్బతింటోందని చెప్పారు. ఈ ఆంక్షల వల్ల జరుగు తున్న ప్రతికూల ప్రభావాలపై క్యూబా విదేశాంగ శాఖ సెప్టెంబరు 12న సమగ్ర సమీక్ష ఇచ్చింది. అయితే ఈ ఏడాది ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ఓటింగ్కు ప్రత్యేక ప్రాధాన్యత వుంది. ఆంక్షల మూలంగా క్యూబా తీవ్ర విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దీనికి తోడు హరికేన్ ఆస్కార్ బీభత్సం ప్రధాన ఆదాయ వనరు అయిన పర్యాటకాన్ని దెబ్బతీసింది. ఆంక్షల వల్ల మందులు, ఆహార కొరత వెంటాడుతోంది. ప్రతి ఏటా తీర్మానాన్ని ఆమోదించడానికి ముందు జనరల్ అసెంబ్లీలో రెండు రోజులపాటు చర్చ జరుగుతుంది. ఈ ఏడాది క్యూబా ఎదుర్కొంటున్న తీవ్రమైన ఒత్తిళ్ళ దృష్ట్యా అనూహ్యమైన రీతిలో పెద్ద సంఖ్యలో ప్రతినిధులు చర్చలో పాల్గొన్నారు. ఈ తీర్మానాన్ని ఎందుకు ఆమోదించాల్సి వుందో 59మంది కారణాలు చెప్పారు. దాదాపు 30 అంతర్జాతీయ సంస్థలు లేదా కూటములు కూడా ఇవే అభిప్రాయాలు వ్యక్తం చేశాయి. వీటిల్లో జి-77, ఆసియాన్, సెలాక్, ఒఐసి, నామ్, కారికామ్ వంటి గ్రూపులు వున్నాయి. అంతర్జాతీయ చట్టాన్ని క్యూబన్ల మానవ హక్కులను ఉల్లంఘిస్తూ అమలు చేస్తున్న ఈ ఆంక్షలను చాలా మంది తీవ్రంగా నిరసించారు. క్యూబాను తీవ్రవాద దేశంగా పేర్కొనడాన్ని ఖండించారు. ఇవన్నీ కలిసి క్యూబా అభివృద్ధిని దెబ్బ తీస్తున్నాయన్నారు. పేద దేశాల మధ్య సహకారం వుండాలని, బహుళ ధృవ ప్రపంచం నెలకొనాలని పలువురు ఉద్బోధించారు. మరికొంతమంది కరోనా సమయంలో క్యూబా అందించిన సాయానికి కృతజ్ఞతలు తెలియచేశారు. సంస్థలు వాషింగ్టన్, న్యూయార్క్, లాస్ ఏంజెల్స్, చికాగో వంటి ప్రధాన నగరాల్లో ప్రదర్శనలు నిర్వహించారు. క్యూబాకు మద్దతు ప్రకటించిన వెంటనే అర్జెంటీనా విదేశాంగ మంత్రి పదవి పోయింది. మితవాద అధ్యక్షుడు జేవియర్ మిలై ఆమెను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.




## ఎన్ఆర్సి తుది ముసాయిదాను బహిరంగపర్చాలి

గౌహతి : అస్సాంలో జాతీయ పౌరుల పట్టిక (ఎన్ఆర్సి) ఫైనల్ డ్రాఫ్ట్ను బహిరంగపర్చాలని సిఎఎ వ్యతిరేక కమిటీ డిమాండ్ చేసింది. పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)కు వ్యతిరేకంగా శనివారం గౌహతిలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించింది. కాగా, అస్సాంలో ఎన్ఆర్సి ఫైనల్ డ్రాఫ్ట్ను బహిరంగపర్చాలని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్జిఐ)కు గతవారంలోనే సిఎఎ వ్యతిరేక కమిటీ లేఖ రాసింది.పౌరసత్వ చట్టం 1955లోని సెక్షన్ 6ఎ యొక్క రాజ్యాంగ చెల్లుబాటును సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత అప్డేట్ చేసిన ఎన్ఆర్సిను బహిరంగపర్చకుండా దాచిఉంచడం అవసరం లేదని లేఖలో కమిటీ స్పష్టం చేసింది. అస్సాంలో ఎన్ఆర్సిను అప్డేట్ చేయడానికి దాదాపు రూ. 1,602 కోట్లను ఖర్చు చేశారని గుర్తు చేసింది. 1971 మార్చి 25 అనే కటాఫ్ తేదీ ఆధారంగా అప్డేట్ చేసిన ఎన్ఆర్సిను 2019 ఆగస్టు 31 ఆర్జిఐకు సమర్పించినా, దురదృష్టవశాత్తూ ఇంకా బహిరంగ పర్చలేదని కమిటీ తన లేఖలో పేర్కొంది. ఆర్జిఐకి ఈ లేఖను కమిటీ చైర్మన్ హిరెన్ గోహైన్, చీఫ్ కోఆర్డినేటర్ దేబెన్ తమూలీ పేరుతో రాసారు.

## మంకీపాక్స్ లక్షణాలతో తిరుచ్చికి వచ్చిన వ్యక్తి

### ఐసొలేషన్ వార్డుకు తరలింపు

తిరుచ్చి: షార్జా నుండి వచ్చిన 32ఏళ్ల వ్యక్తి ఎంపాక్స్ లక్షణాలతో బాధపడుతుండడంతో తిరుచ్చి ప్రభుత్వాసుపత్రిలో ఐసొలేషన్ వార్డులో వుంచారు. గురువారం తెల్లవారు జామున ఎయిర్ ఇండియా విమానంలో వచ్చిన ఆ వ్యక్తి షార్జాలో ఒక ప్రైవేటు సంస్థలో పని చేస్తున్నాడని అధికారులు తెలిపారు. స్వల్పంగానే లక్షణాలు కనిపిస్తున్నాయని, ఆ వ్యక్తి నమూనాలను సేకరించి చెన్నైకు పరీక్షల నిమిత్తం పంపినట్లు పేర్కొన్నారు. ఇంకా ఫలితాలు రావాల్సి వుందన్నారు. అప్పటివరకు ఐసొలేషన్లో వుంచుతామని తెలిపారు. ఇదిలా వుండగా కాంగో, రువాండాల్లో 50వేల మందికి మంకీ పాక్స్ (ఎంపాక్స్) వ్యాక్సినేషన్ను అందజేసినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) చీఫ్ టెడ్రోస్ అదనామ్ గెబ్రెయెసెస్ తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి దాదాపు 60లక్షల డోసులు అందుబాటులో వుంటాయని చెప్పారు. ఇప్పటివరకు ఆఫ్రికాలో 1100మందికి పైగా ఎంపాక్స్తో మరణించారు. జనవరి నుండి 48వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. మెజారిటీ మరణాలు కాంగోలో సంభవించాయి. దీంతో గత నెలలో ఇక్కడ వ్యాక్సినేషన్ డ్రైవ్ను చేపట్టారు.

## 25 నుంచి పార్లమెంట్ సమావేశాలు

న్యూఢిల్లీ : ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. వీటిల్లో పలు కీలక అంశాలపై లోక్సభ, రాజ్యసభ సభ్యులు చర్చించనున్నారు. పలు బిల్లులను సైతం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. వక్ఫ్ సవరణ బిల్లుపై జెపిసి నివేదిక పార్లమెంట్ ముందుకు రానుంది. అనంతరం బిల్లును సభలో ప్రవేశపెడతారు. జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లు కూడా తీసుకురావడానికి ప్రభుత్వం యోచిస్తోంది. జమ్మూకాశ్మీర్కు రాష్ట్ర హెూదా పునరుద్ధరణ తీర్మానం ఈ సమావేశాల్లో ప్రవేశపెడతారా అనేది స్పష్టత లేదు. 18వ లోక్సభ తొలి వర్షాకాల సమావేశాలు జులై 22 నుంచి ఆగస్టు 9 వరకు జరిగాయి.

## లెబనాన్‌పై తాజా దాడుల్లో 52 మంది మృతి

గాజా/ బీరుట్ : తాజాగా లెబనాన్పై ఇజ్రాయిల్ ఆర్మీ జరిపిన దాడుల్లో 52మంది మరణించగా, 72మంది గాయపడ్డారు. లెబనాన్లోని ఈశాన్య ప్రాంతంలోని గ్రామాల్లో ఇజ్రాయిల్ ముమ్మరంగా వైమానిక దాడులకు పాల్పడింది. తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్న తరుణంలో ఇజ్రాయిల్ ఈ దాడులకు తెగబడింది. ఖాన్ యూనిస్ పట్టణంలో 20మంది వున్న ఇంటిపై దాడి జరగడంతో తొమ్మిది మంది మరణించారు. అమజ్ పట్టణంలో జరిగిన దాడిలో 12మంది మరణించారు. ఈశాన్య ప్రాంతంలోని 12కి పైగా గ్రామాల్లో జరిగిన పలు దాడుల్లో 31మంది చనిపోయారు. మొత్తంగా ఈ దాడుల్లోనే 52మంది మరణించారని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. దాంతో కుటుంబాలకు కుటుంబాలు చేతికందిన దాన్ని పట్టుకుని భయంతో దట్టమైన ఆ పొగలు, విధ్వంసం మధ్యనే ఆ ప్రాంతాన్ని వీడి వచ్చేస్తున్నారు. ఇప్పటివరకు లెబనాన్పై దాడులతో దాదాపు 14లక్షల మంది నిర్వాసితులయ్యారని ఐక్యరాజ్య సమితి సంస్థలు అంచనా వేశాయి. కాల్పుల విరమణ చర్చలు కంటి తుడుపు చర్య మాత్రమేనని హమాస్ విమర్శించింది. గాజాపై దాడులు కొనసాగించేందుకు అవసరమైన సమయం కోసం ఈ చర్చల పేరుతో నెతన్యాహు తమకు కావాల్సిన సమయాన్ని తీసుకుంటున్నారని హమాస్ ప్రతినిధి సామి అబూ జుహారీ విమర్శించారు. ఇజ్రాయిల్ దురాక్రమణను నిలువరించడం, బలగాల ఉపసంహరణ, నిర్వాసితులైన పాలస్తీనియన్లను తిరిగి మాతృ దేశానికి రప్పించడం వంటి ప్రతిపాదనలేవీ కాల్పుల విరమణ ప్రతిపాదనల్లో లేవని ఆయన విమర్శించారు. పాలస్తీనియన్లకు ఎంతగానో అవసరమైన భద్రత, సుస్థిరత, స్వాంతన, పునర్నిర్మాణం వంటి అంశాలేవీ ఈ ప్రతిపాదనల్లో వుండడం లేదని హమాస్ సీనియర్ అధికారి బాసెమ్ నయీమ్ విమర్శించారు.తాజాగా ఇజ్రాయిల్ జరిపిన దాడికి దీటుగా బదులిస్తామనిఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేని అన్నారు. ఇజ్రాయిల్ దురాక్రమణపూర్తి దాడులు అంతకంతూ విస్తరించి, పశ్చిమాసియా ప్రాంత యుద్ధంగా దీనిని మార్చాలని అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు చూస్తున్నాయి. ఖమేని ప్రసంగ వీడియోను ఇరాన్ ప్రభుత్వ మీడియా విడుదల చేసింది. దాడి ఎప్పుడు చేసేది వెల్లడించలేదు.దక్షిణ ఇజ్రాయిల్లో ఎర్ర సముద్రం తీరంలో ఇలట్ రిసార్ట్పై నాలుగు డ్రోన్ దాడులు జరిపినట్లు ఇరాక్లోని సంకీర్ణ గ్రూపులు ప్రకటించాయి. కీలకమైన లక్ష్యాలపైనే దాడి చేసినట్లు పేర్కొన్నాయి.





## టైటాన్స్‌కు మూడో విజయం

ప్రో కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్ మూడో విజయాన్ని నమోదుచేసింది. శనివారం గచ్చిబౌలి లోని ఇండోర్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 38-35తో బెంగళూరు బుల్స్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. టైటాన్స్ తరఫున పవన్ సెహ్రావత్ (14 పాయింట్లు), అశీష్ నర్వాల్, అజిత్ పవార్, విజయ్ మాలిక్ రాణించారు. టైటాన్స్‌కు ఇది ఆరు మ్యాచ్‌లలో మూడో విజయం కాగా బెంగళూరుకు ఆరు మ్యాచ్‌లలో ఐదో పరాజయం.



## ఫైనల్‌కు బన్సోద్

హైలో ఓపెన్ సూపర్ 300 టోర్నమెంట్‌లో భారత యువ షట్లర్ మాళవిక బన్సోద్ ఫైనల్‌కు ప్రవే శించింది. శనివారం జరిగిన మహిళల సి గిల్స్ సెమీస్‌లో బన్సోద్.. 23-21, 21-18 తో జులి జకొబ్సెన్ (డెన్మార్క్)ను చిత్తుచేసింది. పురుషుల సింగిల్స్ సెమీస్ పోరులో అయుష్ శెట్టి.. 17-21, 13-21తోక్రిస్టో పొపొవ్ (ఫ్రాన్స్) చేతిలో ఓడాడు.

## ఓటమి దిశగా భారత్ ఏ
## సాయి సుదర్శన్ సెంచరీ

ఆస్ట్రేలియా పర్యటనలో భారత యువ జట్టు అనధికారిక తొలి టెస్టులో ఓటమి దిశగా సాగుతోంది. ఆట రెండోరోజు పూర్తి ఆధిపత్యం సాధించిన కుర్రాళ్లు మూడో రోజు బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. సాయి సుదర్శన్ (103) సెంచరీతో మెరవగా దేవ్‌దత్ పడిక్కల్ (88) తృటితో శతకాన్ని కోల్పోయాడు. కానీ మిడిలార్డర్ వైఫల్యంతో రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 312 పరుగులకు ఆలౌటై ఆసీస్ ఎదుట 225 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 'ఏ'.. 50.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 139 పరుగులు చేసింది. ఆ జట్టు విజయానికి మరో 86 పరుగులు కావాల్సి ఉంది.

# ఇండియా 263 ఆలౌట్




న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడవ టెస్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఇండియా 263 రన్స్‌కు ఆలౌటైంది. దీంతో రోహిత్ సేనకు 28 పరుగుల ఆధిక్యం లభించింది. కివీస్ బౌలర్ అజాజ్ పటేల్ తన స్పిన్‌తో భారత బ్యాటర్లను చుట్టేశాడు. అజాజ్ పటేల్ 5 వికెట్లు తీసుకున్నాడు. చివరలో ఇండియన్ బ్యాటర్ వాషింగ్టన్ సుందర్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లతో 38 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఓపెనర్ శుభమన్ గిల్ 90 రన్స్ చేసి ఔటయ్యాడు. తొలి రెండు టెస్టుల్లో ఓడి సిరీస్‌ను కోల్పోయిన రోహిత్ సేన ఈ మ్యాచ్‌లో విజయం సాధించేందుకు తీవ్రంగా కృషి చేస్తోంది.

## రిషబ్ పంత్, శుభమన్ గిల్ హాఫ్ సెంచరీలు




న్యూజిలాండ్( తో జరుగుతున్న మూడవ టెస్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్, శుభమన్ గిల్ హాఫ్ సెంచరీలు నమోదు చేశారు. ఆ ఇద్దరూ అయిదో వికెట్‌కు కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. తాజా సమాచారం ప్రకారం గిల్ 58, పంత్ 50 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు. కేవలం 36 బంతుల్లోనే పంత్ అర్ధశతకాన్ని బాదాడు. ఇండియా 33 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 163 రన్స్ చేసింది. 72 రన్స్ తేడాతో భారత జట్టు వెనుకబడి ఉన్నది. న్యూజిలాండ్ తన తొలి ఇన్నింగ్స్‌లో 235 రన్స్ చేసిన విషయం తెలిసిందే.

## గోల్డెన్ ఈగల్స్ శుభారంభం తెలంగాణ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్



శ్రీనిధి యూనివర్సిటీ తెలంగాణ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ 4వ సీజన్ రసవత్తరంగా మొదలైంది. తొలి రౌండ్ పోటీలలో గోల్డెన్ ఈగల్స్ జట్టు ఆధిపత్యం ప్రదర్శిం చింది. ఆ జట్టు గోల్ఫర్లు రాణించడంతో మొదటి రౌండ్ పోటీల్లో ఈగల్స్ 253 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఈగల్స్ ఆటగాళ్లు మిథున్ రెడ్డి, శశిధర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి తలా 36 పాయింట్లు స్కోరు చేశారు. డాసోస్ 252 పాయింట్లతో రెండో స్థానాన నిలవగా ఆటమ్ చార్జర్స్ మూడో స్థానంలో ఉంది.

## 2027 దాకా ఆర్సీబీతోనే కోహ్లీ!



ఐపీఎల్ ప్రారంభ సీజన్ (2008) నుంచి రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) తరఫున ఆడుతున్న రన్ మిషీన్ విరాట్ కోహ్లీ మరో మూడేండ్ల పాటు ఆ జట్టుతోనే కొనసాగనున్నాడు. ఈ విషయాన్ని స్వయంగా కోహ్లీనే 'ఆర్సీబీ బోల్డ్ డైరీస్'లో వెల్లడించాడు. 'ఈ సైకిల్ (2024-27) ముగిసేసరికి ఆర్సీబీలో నేను 20 ఏండ్ల కెరీర్‌ను పూర్తిచేసుకుంటా. అది నాకు చాలా ప్రత్యేకం. ఇన్నేండ్ల పాటు ఒకే జట్టుకు ఆడతానని నేను కలలో కూడా ఊహించలేదు. అని కోహ్లీ తెలిపాడు.

## ఢిల్లీ సారథిగా అయ్యర్? ఆసక్తి చూపుతున్న ఫ్రాంచైజీ



కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)కు పదేండ్ల విరామం తర్వాత ఐపీఎల్ ట్రోఫీని అందించినా రిటెన్షన్ జాబితాలో చోటు కోల్పోయిన ఆ జట్టు మాజీ సారథి త్వరలోనే తన పాత ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆడనున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ధర వద్ద పరస్పర అంగీకారం కుదరకపోవడంతో కేకేఆర్‌ను వీడిన అయ్యర్‌ను మళ్లీ జట్టులోకి తీసుకుని సారథ్య బాధ్యతలు అప్పజెప్పాలని ఢిల్లీ యాజమన్యం భావిస్తున్నట్టు తెలుస్తోంది. రిటెన్షన్ ముగిసిన నేపథ్యంలో ఢిల్లీ వద్ద రూ. 73 కోట్ల నగదు ఉండగా దీనిలో ఎక్కువమొత్తం అయ్యర్‌కే వెచ్చించి మళ్లీ కెప్టెన్సీ పగ్గాలు అప్పజెప్పాలనే భావనలో ఉన్నట్టు సమాచారం రిషభ్ పంత్‌ను రిటైన్ చేసుకోకపోవడంతో ఢిల్లీకి కెప్టెన్ అవసరమొచ్చింది. కాగా తమకు ట్రోఫీ అందించిన సారథిని పక్కనబెట్టారని వస్తున్న విమర్శలపై కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ స్పందించాడు.




## సంక్రాంతికి వస్తున్నాం

అగ్ర కథానాయకుడు వెంకటేష్ నటిస్తున్న తాజా చిత్రానికి 'సంక్రాంతికి వస్తున్నాం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అనిల్ రావిపూడి దర్శకుడు. ఎఫ్-2, ఎఫ్-3 చిత్రాల తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న మూడో చిత్రమిది కావడం విశేషం. దీంతో ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు ఏర్పడ్డాయి. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. శుక్రవారం టైటిల్‌ను ప్రకటించడంతో పాటు ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. హీరో, ఆయన భార్య, మాజీ ప్రేయసి మధ్య నడిచే ట్రయాంగిల్ క్రైమ్ ఎంటర్‌టైనర్ ఇదని, ఆద్యంతం హాస్యప్రధానంగా ఆకట్టుకుంటుందని చిత్రబృందం పేర్కొంది. మీనాక్షి చౌదరి, ఐశ్వర్యరాజేష్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, రచన-దర్శకత్వం: అనిల్ రావిపూడి.

## బీటౌన్ లో బిజీ బిజీ.. నేషనల్ క్రష్ ఇమేజ్‌ను పర్ఫెక్ట్ క్యాష్ చేసుకుంటున్న రష్మిక

షార్ట్ స్పాన్‌లోనే సౌత్‌లో టాప్ లీగ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రష్మిక మందన్న ఇప్పుడు బాలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అయితే నార్త్ జర్నీలో ముందు కాస్త తడబడినట్టుగా కనిపించిన రష్మికకు ఇప్పుడు మాత్రం అన్నీ పాజిటివ్ సైన్సే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా నేషనల్ క్రష్ ఇమేజ్‌ను పర్ఫెక్ట్ క్యాష్ చేసుకుంటూ వరుస అవకాశాలతో దూసుకుపోతున్నారు. షార్ట్ స్పాన్‌లోనే సౌత్‌లో టాప్ లీగ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రష్మిక మందన్న ఇప్పుడు బాలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అయితే నార్త్ జర్నీలో ముందు కాస్త తడబడినట్టుగా కనిపించిన రష్మికకు ఇప్పుడు మాత్రం అన్నీ పాజిటివ్ సైన్సే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా నేషనల్ క్రష్ ఇమేజ్‌ను పర్ఫెక్ట్ క్యాష్ చేసుకుంటూ వరుస అవకాశాలతో దూసుకుపోతున్నారు.



## జగపతిబాబు ఆ సినిమాకు రెమ్యూనరేషన్ తీసుకోలేదు : దిల్ రాజు




టాలీవుడ్ సీనియర్ నటుడు జగపతిబాబుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు ప్రముఖ నిర్మాత దిల్ రాజు. తన నిర్మాణంలో వచ్చిన ఒక సినిమాకు అసలు డబ్బులు తీసుకోకుండా నటించినట్లు తెలిపాడు. ప్రకాశ్‌రాజ్, త్రిష ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం ఆకాశమంతా. తండ్రికూతుళ్ల సెంటిమెంట్ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం 2008లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అయితే రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న దిల్ రాజు ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. ఈ సినిమాకు జగపతిబాబు రెమ్యూనరేషన్ తీసుకోలేదని వెల్లడించాడు. ఈ మూవీ టైంలో ఒక పాత్ర ఉంది చేస్తారా అని జగపతిబాబును సంప్రదించాం.. అయితే ఈ పాత్ర నచ్చడంతో మూవీ ఒకే చెప్పాడు. అనంతరం రెమ్యూనరేషన్ టాపిక్ వస్తే.. ఫ్రీగా చేస్తాను అన్నాడు. దీంతో మేం అందరం షాక్ అయ్యాం. అయితే జగపతిబాబు మాట్లాడుతూ.. నాకు వేతనం వద్దు రాజు.. మంచి చిత్రంలో భాగం అవుతున్న అది చాలు అన్నాడు.



## పెళ్ళై, తల్లైనా.. తగ్గేదే లే..! ఈ అమ్మడి అందం ముందు ఏ యంగ్ హీరోయిన్ పనికిరాదేమో..!

ప్రణీత నటించిన సినిమాలు బాక్సాఫీస్ దగ్గర అంతగా ప్రభావం చూపలేదు. దాంతో ఈ అమ్మడు. సెకండ్ హీరోయిన్ గా మారిపోయింది. మహేష్ బాబు బ్రహ్మోత్సవం సినిమాలో.. అలాగే పవన్ కళ్యాణ్ అత్తారింటికి దారేది సినిమాల్లో సెకండ్ హీరోయిన్ గా చేసింది.

టాలీవుడ్ లో బాపు బొమ్మ అంటే టక్కున గుర్తొచ్చే పేరు ప్రణీత శుభాష్. ఈ ముద్దుగుమ్మ తన అందచందాలతో పాటు నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఏం పిల్లో ఏం పిల్లోడో సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020